


రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 149 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 18 జూన్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 149 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 18 TUESDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# జమ్మూకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్



శ్రీనగర్: ఉత్తర కాశ్మీర్ బండిపోరా జిల్లాలోని ఆరాగం ప్రాంతంలో ఆదివారం రాత్రి జరిగిన కాల్పుల్లో గుర్తు తెలియని ఉగ్రవాది మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆరాగం ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులు దాక్కొని ఉన్నట్లు సమాచారం అందటంతో భద్రత బలగాలు అక్కడికి చేరుకొని కాల్పులు జరిపాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక ఉగ్రవాది మరణించినట్లు తెలుస్తోంది. ఉగ్రవాది మృతదేహాన్ని డ్రోన్ సాయంతో గుర్తించినట్లు పోలీసులు చెప్పారు. మరోవైపు.. జమ్ము కాశ్మీర్‌లోని పరిస్థితులపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఢిల్లీలో సమావేశం జరిగింది. కాశ్మీర్‌లో చెలరేగుతున్న ఉగ్రవాదం ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను అమిత్ షా ఆదేశించారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో చోటు చేసుకుంటున్న ఉగ్రవాద దాడుల పరిస్థితులను పరిశీలించడానికి సోమవారం చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ అక్కడ పర్యటించనున్నారు.

# జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రదాడులపై అమిత్ షా సమీక్ష



శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో ఇటీవల ఉగ్రదాడుల ఘటనల నేపథ్యంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఆదివారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత వారంరోజుల వ్యవధిలోనే నాలుగు దాడి ఘటనలు జరగడం, అమర్‌నాథ్ యాత్రకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో భద్రతా చర్యలపై అధికారులతో ఆయన దాదాపు ఐదుగంటల పాటు సమావేశమయ్యారు. ఉగ్రవాదులు భారత భూభాగంలోకి చొరబడేందుకు ఉపయోగిస్తున్న సొరంగాలను గుర్తించాలని.. అదే సమయంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నిఘా వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు. డ్రోన్ చొరబాట్లను సైతం సమర్థవంతంగా ఎదుర్కోవాలని చెప్పారు. సైన్యం, పారామిలిటరీ బలగాలు పరస్పర సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన స్పందించాలని షా సూచించారు. భద్రతాపరంగా అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, కాబోయే ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, కేంద్ర హెూం శాఖ కార్యదర్శి అజరు భల్లా, కేంద్ర నిఘా సంస్థ డైరెక్టర్ తపన్ దేకా, సిఆర్‌పిఎఫ్ డిజి అనీశ్ దయాళ్ సింగ్, బిఎస్ఎఫ్ డిజి నితిన్ అగర్వాల్, డిజిపి ఆర్ఆర్ స్వైన్ తదితరులు హాజరయ్యారు.





# నెల్లూరులో పెద్దపులి కలకలం



నెల్లూరు : జిల్లాలో పెద్దపులి కలకలం సంచలనం రేపింది. మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లి అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తోంది. కదిరినాయుడిపల్లి వద్ద ముంబాయి- నెల్లూరు జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనాలపై పెద్దపులి దాడి చేసింది. ఒక్క సారిగా పెద్దపులి వాహనాలపై దాడి చేయడంతో ప్రయాణీకులు భయభ్రాంతులకు గురయ్యారు. పెద్దపులి సంచారంతో అటవీ ప్రాంత గ్రామాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటన ప్రాంతానికి చేరుకుని సమీక్షించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ఎవరినీ కాదనలేని పరిస్థితుల్లో చంద్రబాబు



చిత్తూరు : చిత్తూరు నేత కోసం వైసీపీ నుంచి టీడీపీలో చేరి సత్యవేడు నుంచి గెలుపొందిన ఆదిమూలం పేరును మంత్రిగా పరిశీలించాలని రజనీకాంత్ నేరుగా చంద్రబాబును కోరినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అయితే, పార్టీ నుంచి ఏకంగా 135 మంది గెలవటం..జనసేన, బీజేపీకి మంత్రులుగా అవకాశం ఇవ్వాల్సి ఉండటంతో చంద్రబాబు సామాజిక - ప్రాంతీయ సమీకరణాల ఆధారంగా మంత్రివర్గ కూర్పు చేసారు. అందులో రజనీ సిఫార్సు చేసిన పేరు పరిశీలన సమయంలోనే చిత్తూరు జిల్లా నుంచి పలువురు ఆశావాహుల నుంచి ఒత్తిడి పెరిగింది. చంద్రబాబు లెక్క చిత్తూరు జిల్లాకు సంబంధించి పలమనేరు ఎంఎల్ ఎ అమర్‌నాథ్‌రెడ్డికి, అన్నమయ్య జిల్లా నుంచి నల్లారి కిషోర్ కూమార్‌రెడ్డికి అవకాశం వస్తుందని అందరు భావించారు. ఇద్దరు దిగ్గజ రాజకీయాల కుటుంబాల వారు కావడంతో ఖచ్చితంగా ఒకరికి వస్తుందని భావించారు. ఎస్సీ వర్గం నుంచి జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యేలు ఆశలు పెట్టుకున్నారు. అదే సమయంలో రజనీకాంత్ సిఫార్సు చేసిన పేరు పైన చంద్రబాబు ఆలోచన చేసారు. ఎవరినీ కాదనలేని పరిస్థితుల్లో చంద్రబాబు ఎవరికీ అవకాశం ఇవ్వలేదు. ఈ పరిస్థితులను రజనీకి చంద్రబాబు వివరించినట్లు సమాచారం.

# పేదవాడి ఆకలి తీర్చేందుకు సిద్ధమౌతున్న ప్రభుత్వం

- గత 5 సంవత్సరాలుగా వైఎస్ జగన్ పాలనలో మూతపడ్డ అన్న కాంటీన్లను పునఃప్రారంభించబోతోంది
- అందుబాటులోకి సరికొత్తగా అన్న క్యాంటీన్లు
- చంద్రబాబు ఆదేశాలతో అన్నా క్యాంటీన్ల పనులు వేగవంతం
- అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభం కానుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్న విజయవాడ వాసులు

విజయవాడ : పేదవాడి ఆకలి తీర్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుం బిగించింది. పేదలు, కూలీలు, రిక్షా, ఆటో డ్రైవర్లకు కడుపు నింపే శుభవార్త చెప్పింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు సిద్ధం అవుతున్నాయి. గత 5 సంవత్సరాలుగా వైఎస్ జగన్ పాలనలో మూతపడ్డ అన్న కాంటీన్లను పునఃప్రారంభించబోతోంది. గతంలో 5 రూపాయలకే కడుపు నిండా భోజనం చేసిన పేద ప్రజలకు, మళ్లీ అవే రోజులు తిరిగి రాబోతున్నాయి. పేదల ఇబ్బందులు మరో మూడు వారాల్లో తీరబోతున్నాయి. అయితే చంద్రబాబు

# పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు

- నీటిని గరిష్ఠంగా ఉపయోగించుకునే అవకాశాలు పరిశీలించాలి
- వైకుంఠపురం వరకు కుడి కాలువను పొడిగించడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశం



అనంతరం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం చేరుకున్నారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో పోలవరం వద్దకు వచ్చిన సీఎం చంద్రబాబు.. ప్రాజెక్టుపై ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టును నేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పోలవరం ప్రాజెక్టు హిల్ వ్యూ వద్ద ప్రజాప్రతినిధులందరినీ చంద్రబాబు పలకరించారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు హిల్ వ్యూ నుంచి స్పిల్ వే ను పరిశీలించారు సీఎం. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన

3

# జగన్ సభకు వస్తారా రారా...

- అసెంబ్లీలో జగన్ సీటు అక్కడేనా
- అసెంబ్లీకి జగన్ రాకపై ఉత్కంఠ



అమరావతి : అసెంబ్లీ సమావేశాల్లో ఏపీలో కొత్తగా ఎన్నికలైన సభ్యులతో అసెంబ్లీ సమావేశం కానుంది. గత శాసనసభలో చోటు చేసుకున్న పరిణామాలతో తాను సీఎంగానే ఈ సభలో అడుగుపెడతానంటూ చంద్రబాబు నాయుడు సవాల్ చేశారు. ప్రస్తుతం చంద్రబాబు సీఎం హెూదాలో శాసనసభలో అడుగుపెట్టబోతున్నారు. దీంతో జగన్ శాసనసభ సమావేశాలకు హాజరై ప్రభుత్వానికి సహకరిస్తారా లేదా.. తొలిరోజు నుంచే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించి ప్రభుత్వంపై విమర్శలను కొనసాగిస్తారా అనే ఉత్కంఠ నెలకొంది. ప్రతిపక్ష హెూదా కూడా లేకపోవడంతో వైసీపీకి శాసనసభలో పెద్దగా ప్రాధాన్యత ఉండదు. అదే సమయంలో ప్రతిపక్ష హెూదా దక్కకపోవటంతో జగన్ కు ప్రతిపక్ష నేతగా అవకాశం కష్టంగానే కనిపిస్తోంది. సభలో ట్రెజరీ బెంచ్ లకు ఎదురుగా

3

# మంగళగిరిలో ఉన్న గంజాయిని 100 రోజుల్లో పూర్తిగా అరికట్టాలి

## - మంత్రి నారా లోకేష్



అమరావతి : బక్రీద్ పండుగను ముస్లిం సోదరులంతా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. ముస్లింల ప్రార్ధనల్లో పలువురు రాజకీయ ప్రముఖులు

3

# ఎడిటోరియల్

## యాంత్రిక జీవితంలో విహారయాత్రలు !

డిజిటల్ యుగపు భూకుగ్రామంలో ఆధునిక వేగవంతమైన ఉరుకుల పరుగుల జీవితం, ఎవ్వరికీ ప్రశాంతత లేదు, విరామం దొరకట్లేదు, అంతు కనిపించడం లేదు, ఫలితం సంతృప్తిని ఇవ్వడం లేదు. జీవితాలు యంత్ర సమానం అయ్యాయి. ఉల్లాస క్షణాలు, అమితానంద దృశ్యాలు కరువయ్యాయి. సంతోషంగా కుటుంబ సభ్యులతో గడిపే ఘడియలు కొన్ని క్షణాలైన బహు అరుదైనాయి. నవ్య నాగరికతలో అమ్మ నాన్నలు ఉద్యోగులుగా, జీవనోపాధిలో తలమునకలయిన పెద్దలుగా, పిల్లలు విద్యార్జనలో బిజీగా ఉండడంతో ఇంట్లో అందరూ కలిసి ఆప్యాయంగా మాట్లాడుకోవడం, ఆటపాటల ఆనందసాగరంలో మునిగితేలడం అసాధ్యమైపోతున్నది. మన యాంత్రిక జీవితాల్లో కొంత ఉపశమనం, ఆరోగ్య పరిరక్షణ వెతుక్కుంటూ ఉల్లాసం కోసం విహార యాత్రలు, ప్రర్యాటక క్షేత్ర దర్శనాలు, విజ్ఞాన వివేకాలను మెరుగుపరుచుకోవడాన్కి విజ్ఞాన యాత్రలు లాంటివి ఎంతగానో ఉపయోగపడతాయని మనకు తెలుసు.

పిక్నిక్ లేదా విహార యాత్రల్లో సహజ ప్రకృతితో మమేకమవుతూ, హరిత దుప్పట్ల మీద కుటుంబ సభ్యులు భోజనాలు చేస్తూ ఆనంద క్షణాలు ఆస్వాదించడం ఓ అద్భుత అవకాశం. దైనందిన జీవన పయనంలోంచి స్వల్ప విరామం తీసుకొని, మానసిక ఉల్లాసం పొందడానికి బంధువులు, స్నేహితులతో విహార యాత్రలు చేయాలనే అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రతి ఏట 18 జూన్న 'అంతర్జాతీయ విహారయాత్రల దినం (ఇంటర్నేషనల్ పిక్నిక్ డే)' పాటించుట జరుగుతున్నది. 1800 మధ్య కాలంలో ఫ్రెంచ్ విప్లవ సమయాన విహారయాత్రల ఆలోచనలు ప్రారంభమైనాయి. 20 జూన్ 2009న లిస్బన్, పోర్చుగల్లో 22,000 మందితో నిర్వహించిన అతి పెద్ద విహారయాత్ర 'గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో కూడా చోటు దక్కించుకుంది. అంతర్జాతీయ విహారయాత్రల దినం రోజున విద్యాలయాలు, కుటుంబాలు విహార యాత్రలు నిర్వహించుట జరుగుతుంది. పలు తినుబండారాలు, శీతలపానీయాలు, స్వీట్లు, పండ్లు, కేక్లు, సాండ్విచ్చెస్ లాంటి అనేక రకాల ఆహార పదార్థాలతో పాటు క్రీడా వస్తువులు వెంట తీసుకొని విహారయాత్రలకు వెళతారు. ప్రతి ఒక్కరు ప్రకృతి సౌందర్యాలను ఆస్వాదిస్తూ, తమ వయసును మరిచి, పిల్లలుగా మారిపోతూ, సాంస్కృతిక కార్యక్రమాలతో అమితానందాన్ని పొందుతూ, మానసిక ఉల్లాసాన్ని పొందుటకు, మనసు తేలిక పరుచుకునేందుకు విహారయాత్రలు ఉపయోగపడతాయి.

విహారయాత్రలతో పిల్లలకు ప్రకృతి అందాలు అనుభవించే అద్భుత అరుదైన అవకాశం దొరుకుతుంది. విహారయాత్రలు పిల్లలకు విజ్ఞానయాత్రలుగా కూడా ఉపయోగపడతాయి. జూన్ 3వ వారంలో వాతావరణం కూడా అహ్లాదకరంగా, ఆకర్షణీయంగా విహారయాత్రలకు అనుకూలంగా ఉంటుంది. విహారయాత్రల నిర్వహణ ద్వారా పిల్లలకు, తల్లితండ్రులకు, తాత బామ్మలకు మధ్య చక్కటి ప్రేమానుబంధాలు ఏర్పడతాయి. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో ఆగష్టు మ్నెదటి సోమవారం సెలవు దినంగా 'పిక్నిక్ డే' నిర్వహించుట జరుగుతుంది. జీవితాలను పరిపూర్ణంగా ఆస్వాదించడానికి, శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడే విహారయాత్రల వంటి అన్ని రకాల కార్యక్రమాలను నిర్వహించుకొనుటకు అందరు ముందుకు రావాలని, యాంత్రిక జీవితంలోంచి బయటపడి అపురూప ఆనంద క్షణాలను అనుభవించే అద్భుత అవకాశాలను జారవిడుచుకోవద్దని మనవి. ధనార్జన మాత్రమే ఆనందాన్ని ఇవ్వదని, ఆనందించలేని జీవితం నిరర్థకమని తెలుసుకుందాం. ఆనందమయ జీవన విధానంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలుసుకుందాం. ఆనందమే ఆరోగ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమని నమ్మదాం. కనీసం వానాకాలంలో అయినా వన భోజనాలు, దర్శనీయ క్షేత్రాలకు ప్రణాళికలు వేద్దాం, సాకారం చేసుకుందాం.

...........................

# నీట్ స్కామ్ అనడానికి గుజరాత్ ఎఫ్ఐఆర్ నిదర్శనం



చెన్నై : ప్రతిభకు కొలమానంగా ఉండాల్సిప నీట్ పరీక్ష సమాజంలో ప్రజలందరిపై ప్రభావం చూపే స్కామ్కు వేదికని పదేపదే రుజువైందని తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షులు ఎంకె స్టాలిన్ విమర్శించారు. నీట్ అక్రమాల్లో అనేకమంది ఉపాధ్యాయులు, కోచింగ్ సెంటర్ల ప్రమేయం ఉందని గుజరాత్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఈ పరీక్షలో జరగాల్సిన 'తక్షణావసరమైన వ్యవస్థాగత మార్పుల'ను ప్రస్తావిస్తుందని తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'విద్యార్థులకు, సామాజిక న్యాయానికి, పేదలకు వ్యతిరేకమైన నీట్ వ్యవస్థను రక్షించడాన్ని కేంద్ర ప్రభుత్వం ఇకనైనా ఆపాలి' అని డిమాండ్ చేశారు. నీట్ చుట్టూ కొనసాగుతున్న వివాదాలు ప్రాథమికంగా ఉన్న అసమాన స్వభావాన్ని ఎత్తిచూపుతున్నాయని తెలిపారు. 'వేల సంవత్సరాలుగా విద్య నిరాకరించబడిన అణగారిన ప్రజల అభ్యున్నతి కోసం మనం మరిన్ని అవకాశాలను అందించాలి. దీనికి విరుద్ధంగా అటువంటి విద్యార్థుల అవకాశాలను నీట్ అడ్డుకుంటుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఎ)ను కేంద్ర విద్యా మంత్రి సమర్థించినప్పటికీ అందుకు భిన్నమైన సంఘటనలు జరుగుతున్నాయి' అని స్టాలిన్ పేర్కొన్నారు.

# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తిగా జగన్

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్



తిరుపతి : రుయా ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ.. ఆరోగ్యశాఖను అనారోగ్య శాఖగా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆరోగ్యశ్రీలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వైద్య, ఆరోగ్య శాఖలో అవినీతికి పాల్పడ్డ ఏ ఒక్కరిని వదిలిపెట్టబోమన్నారు. ఆంధ్రప్రదేశ్కు అవసరమైన సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ప్రక్షాళన దిశగా ముందుకెళుతున్నామని సత్యకుమార్ తెలిపారు. రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదన్నారు. వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఖచ్చితంగా చర్యలు ఉంటాయని సత్యకుమార్ అన్నారు. రుయా ఆసుపత్రిలో ఎక్స్ రే మిషన్లు పాతవేనన్నారు. ఓపి కోసం గంటల తరబడి రోగులు వేచి చూడాల్సి వస్తోందన్నారు. రిషికొండలో జగన్ ఇచ్చిన హంగూ, ఆర్భాటం చూసి ఆశ్చర్యమేసిందని తెలిపారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నాడు.

# కాంగ్రెస్ పాలనలో యువత ఆందోళన చెందుతుంది

- కేసీఆర్ బొమ్మ ఉందని సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇవ్వట్లే
- నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది
- ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి
- పేదల పట్ల ఇంత వివక్ష ఎందుకు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో యువత ఆందోళన చెందుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ జాడ పత్తా లేదని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్లో పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్ పోస్టులు పెంచాలని కోరారు, ఇప్పుడు గ్రూప్ విద్యార్థులు పోస్టులు పెంచాలని కోరితే స్పందించడం లేదన్నారు.గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో పాస్ అయిన విద్యార్థులకు 1:50 కాకుండా 1:100 చొప్పున మెయిన్స్ ఎగ్జామ్కు అవకాశమివ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. తద్వారా ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు మేలు జరుగుతుందని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 1:100 విధానం అమలు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తుచేశారు. ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం యుతను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీయాలని అభ్యర్థులు బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం ఇచ్చారని చెప్పారు. గ్రూప్స్ పరీక్షలకు మధ్య వ్యవధి ఉండాలని అభ్యర్థులు కోరుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వచ్చి ఆరు నెలలయిందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని విమర్శించారు. పింఛన్ ఎప్పుడిస్తరని అవ్వతాతలు అడుగుతున్నారని చెప్పారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు క్రమం తప్పకుండా పెన్షన్ వచ్చేందని అంటున్నారని తెలిపారు. రెండు నెలల నుంచి ఆసరా పింఛన్ రావడం లేదని వెల్లడించారు. అవ్వతాతలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న పింఛన్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన పేరుతో తీసుకున్న ఆరు గ్యారంటీల దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజాపాలన ఆచరణలో ఏమైందన్నారు. పేదల పట్ల ఇంత వివక్ష ఎందుకని నిలదీశారు. ఏపీ సీఎం మొదటి సంతకంతో పింఛన్ రూ.4 వేలకు పెంచారని, మీరు ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలన్నారు. పక్కన ఆంధ్రప్రదేశ్ ఇచ్చినప్పుడు మీరెందుకు ఇవ్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వికలాంగులకు రూ.6 వేల పింఛన్ వెంటనే ఇవ్వాలన్నారు. చేనేత, గీత కార్మికులకు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ పేషెంట్లకు బీఆర్ఎస్ హాయంలో పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చామని చెప్పారు. ఇంటికి రెండు పింఛన్లు ఇస్తామన్నారని గుర్తుచేశారు.

# విద్యార్థుల బ్యాగులు తనిఖీ చేయాల్సిందే

- విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు యాజమాన్యాలు సహకరించాలి
- పాఠశాల యాజమాన్యాలు ఒక రిటైర్డ్ పోలీస్ను రిక్రూట్ చేసుకోవాలి
- టీజీన్యాబ్ డైరెక్టర్ సందీప్



హైదరాబాద్ : కొన్ని నెలల కిందట డ్రగ్స్ తీసుకున్న మహిళకు పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని, తాజాగా నిర్వహించిన టెస్టుల్లో ఆమెకు నెగిటివ్ వచ్చిందని టీజీన్యాబ్ డైరెక్టర్ సందీప్ వెల్లడించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ముఖ్యంగా స్కూల్స్, కాలేజీల్లో మత్తుపదార్థాల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం అయిన నేపథ్యంలో యాజమాన్యాలకు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య పలు సూచనలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు యాజమాన్యాలు సహకరించాలని సందీప్ శాండిల్య కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల స్కూల్ బ్యాగులను 100శాతం తనిఖీ చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. బ్యాగుల్లో ఈ-సిగరెట్స్, గంజాయి, లిక్కర్ బాటిళ్లు ఉంటున్నాయని, అందుకే తప్పని సరిగా రోజూ వారి బ్యాగులు తనిఖీ చేయాలన్నారు. విద్యాసంస్థల్లో కొంతమంది సీనియర్లు జూనియర్లను డ్రగ్స్ కోసం ఉపయోగించుకుంటున్నారని, దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యాంటి డ్రగ్ కమిటీలు పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. పాఠశాల యాజమాన్యాలు ఒక రిటైర్డ్ పోలీస్ను రిక్రూట్ చేసుకోవాలని ఆదేశించారు.

# ఏపీని ఆసక్తిగా గమనిస్తున్న తెలంగాణ

- తెలంగాణ యువత దృష్టిని ఆకర్షిస్తున్న చంద్రబాబు నిర్ణయం
- జాబ్ క్యాలెండర్ ఇవ్వాలని రేవంత్ సర్కార్ను డిమాండ్ చేస్తున్న యువత



హైదరాబాద్ : రేవంత్ రెడ్డికి గురువుగా భావించే చంద్రబాబు దూకుడుగా ముందుకు వెళుతుంటే, రేవంత్ రెడ్డి చంద్రబాబుకు దీటుగా దూకుడు చూపించలేకపోతున్నారా అన్నది ఏపీ, తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. ఏపీని ఆసక్తిగా గమనిస్తున్న తెలంగాణా టిడిపి అధినేత చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయం సాధించి టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, పాలనలో తన మార్కు చూపించాలని ప్రయత్నం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించాలని చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు, రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును త్వరితగతిని పూర్తిచేసి ఏపీ రైతాంగానికి సాగునీరు అందించాలని చంద్రబాబు ప్రణాళిక ప్రస్తుతం తెలుగు రాష్ట్రమైన తెలంగాణ కూడా ఆసక్తిగా గమనిస్తోంది. తెలంగాణా యువత దృష్టిని ఆకర్షిస్తున్న చంద్రబాబు నిర్ణయం అంతే కాదు చంద్రబాబు పాలనా పగ్గాలు చేపట్టిన తొలినాడే ఐదు కీలక ఫైళ్ళ పైన సంతకాలు చేశారు. ఒకటి ఏపీలో మెగా డీఎస్సీకి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ చంద్రబాబు సంతకం చేయగా, స్కిల్ సెన్సెస్ కూడా చేపట్టనున్నట్టు చంద్రబాబు తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజల దృష్టిని ముఖ్యంగా తెలంగాణ యువత దృష్టిని ఆకర్షిస్తుంది. జాబ్ క్యాలెండర్ కోసం యువత డిమాండ్ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు లేవని లబోదిబోమన్న నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉద్యోగాలు వస్తాయని పెద్ద ఎత్తున ప్రచారం చేసి, రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చింది. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పటివరకు ఆ ప్రయత్నం చేయలేదు. ఈ క్రమంలోనే తెలంగాణాలోని యువత ఉద్యోగాల కోసం త్వరలో జాబ్ క్యాలెండర్ ఇవ్వాలని రేవంత్ సర్కార్ను డిమాండ్ చేస్తుంది.

# మసీదులు, ఈద్గాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 17 : సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఏటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా మసీదులు, ఈద్గాల వద్ద జిల్లా పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ సర్వమత సమ్మేళనమైన మన భారతదేశంలో ప్రతీ ఒక్కరు ఇతరుల మనోభావాలను, ఆచార వ్యవహారాలను గౌరవించుకోవాలన్నారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం ఇవ్వకుండా ముందు నుంచే పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతమైన వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించుకునే విధంగా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరగకుండా నిఘా ఉంచామని, సోషల్ మీడియాపై నిరంతర పర్యవేక్షణ ఉంచామని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు.



# మాట తప్పని మహనీయుడు చంద్రబాబు నాయుడు




రాయల్ జర్నలిజం (రాయచోటి) జూన్ 18 : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లో ఈరోజు రాయచోటి శాసనసభ్యులు అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆఫీసు నందు సోమవారం వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బంద్రేవుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి వికలాంగులకు 6000 పెంచిన ఇవ్వాలని వికలాంగులు సంఘాలు ప్రభుత్వం పైన ఉద్యమాలు చేసినా కూడా ప్రభుత్వానికి నిమ్మకు నీరుత్తే విధంగా వ్యవహరించారు ఎన్నికల మేనిఫెస్టో చంద్రబాబు నాయుడు వృద్ధాప్యంచెను వృద్ధులకు వితంతువులకు 4000 ఇస్తామని మాట ఇచ్చారు అదేవిధంగా వికలాంగులకు 6000 పింఛన్ ఇస్తామని చెప్పడం జరిగింది ఇప్పుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం సంతకాలు కూడా చేయడం జరిగింది. ఇటువంటి నాయకుడు మన ఆంధ్రప్రదేశ్కు కావాలని వృద్ధులైతేనే వితంతువులయితేనే వికలాంగులయితేనే రాష్ట్రమంతా సుఖ సంతోషాలతో వారి వారి సంతోషా లు వాళ్లు తెలియజేస్తున్నారు ఇటువంటి నాయకుడు మన రాష్ట్రానికి కావాలని మరి ఎంతో మంది కోరుకుంటున్నారు ఇదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆడవారికి ఏ విధంగా బస్సులు పీక చెప్పినారు అదేవిధంగా వికలాంగులకు కూడా బస్సు పాసులు రైల్వే పాసులు ఫ్రీగా చేస్తే బాగుంటుందని మేము మా వికలాంగుల వైపు నుండి సంఘీభావం తెలియజేస్తున్నాం గతంలో ఈ విధంగా వికలాంగులకు రావలసిన అన్ని వనరులు కూడా చంద్రబాబు నాయుడు చేశారు ఇప్పుడు కూడా ఈ ఐదేళ్లు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయనకు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సాటి వికలాంగులు అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు గణపతి, అన్వర్ బాషా, రామచంద్రారెడ్డి, మణికంఠ రెడ్డి, గూల్చెరువు రమణ, మేదరపల్లి రమణయ్య, మరి కొంతమంది వికలాంగులు హాజరయ్యారు.

# ఘనంగా నిర్వహించిన మహాభారతిజ్ఞం



రాయల్ జర్నలిజం ( రామాపురం ) జూన్ 17 : రామాపురంలో జరుగుతున్నటువంటి మహాభారత యజ్ఞాన్ని హరికథ రూపంలో పి కౌసల్య ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహాభారత యజ్ఞ ధర్మకర్త మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవులరమేష్ రెడ్డి అయోధ్య పురం చిన్ రెడ్డి మోపురి భక్తులు రెడ్డి జి దొరస్వామి నాయుడు దేరంగుల ఆదన్న ముమ్మసానిరాజగోపాల్ రెడ్డి బొమ్మలైన మునిరత్నం పూజారి రామచంద్ర రెడ్డి హార్మోనిస్ట్ బాబు వైలెన్ గురు ప్రసాద్ కపాలిస్తూ మధు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కారంచేడులో బక్రీద్ వేడుకలు



రాయల్ జర్నలిజం (కారంచేడు) జూన్ 17 : కారంచేడు గ్రామంలో బక్రీద్ పండుగ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి చీరాల రోడ్డులో ఉన్న ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ పండుగ విశిష్టతను ముస్లిం పెద్దలు యువతకు వివరించారు

# ఘనంగా జరిగిన బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రార్థనలు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 17 : బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని మానవత్వ లక్షణాలలో త్యాగం చాలా గొప్ప గుణం అని హాఫీజ్ జనాబ్ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ సందేశం ఇచ్చారు. మహా ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం వారు దైవ సందేశానుసారం తమ ప్రియాతి ప్రియమైన పుత్రుడు ఇస్మాయిల్ జబీయుల్లాను భగవంతునికి సమర్పించడానికి సంసిద్ధులయ్యారని వారి త్యాగనిరతికి ప్రతీకగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలియజేశారు. జమేదార్ పేటలోని ఈద్గాహ్ లో హాఫీజ్ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించటం జరిగింది. ప్రార్థన అనంతరం షబ్బీర్ హుస్సేన్ గారు పై సందేశాన్ని ప్రబోధించారు. ఖుర్బానీ ఇవ్వటం వలన పేద సాదలు కూడా ఆనందంగా పండుగ జరుపుకుంటారని తెలియజేశారు. ప్రముఖ సాహితీవేత్త అబ్దుల్ ఖాదర్ జీలానీ మాట్లాడుతూ భగవంతుని ఆజ్ఞను ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం వారు శిరసా వహించారని అదే విధంగా తండ్రి ఆజ్ఞ ప్రకారం తన్ను తాను భగవంతునికి సమర్పించుకోవటానికి ప్రవక్త ఇస్మాయిల్ జబీయుల్లా వారు తమ పూర్తి సంసిద్ధతను తెలియజేశారని ఇటువంటి దేవుని పట్ల అచంచల విశ్వాసం తండ్రి ఆజ్ఞను తూ చ తప్పక పాటించే గొప్ప గుణం సమాజానికి ఎంతో అవసరమని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో అంజుమన్ ఎ ఇస్లామియా బాపట్ల ఉపాధ్యక్షులు బాజీ, ఖాదర్ వలీ, బాష షేక్ ఇస్మాయిల్ జబీబుల్లా మస్తాన్ వలి మూసా కలీముల్లా తదితరులు పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 17 : రామసముద్రం మండల కేంద్రంలోని మైనార్టీ ముస్లిం సోదరులు సోమవారం అంగరంగ వైభవంగా బక్రీద్ పండుగను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రామసముద్రంలో దిగవపేట నుండి ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీగా చెక్పోస్ట్ మీదుగా రామసముద్రం శ్రీ నివాసపురం ప్రధాన రహదారి పక్కనున్న ఈద్గా దగ్గరకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద ముత్తవల్లి సిరాజ్ భాష మాట్లాడుతూ ఈ బక్రీద్ ఎంతో పవిత్రమైనదని త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తోందని అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని ఆయన కోరారు. రైతులకు వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు, సుఖ శాంతులుతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. చెంబకూర్, ఆర్ నడింపల్లి, తిరుమల రెట్లపల్లి, గొల్లపల్లి, కేసి పల్లి, ఉలపాడు మొదలగు గ్రామాలలో బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇలాంటి అవాచనీయ సంఘటనలు ఎత్తకుండా రామ సముద్రం ఎస్సై చంద్రశేఖర్ కట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్వల్లి సిరాజ్ భాష, ఎంపీటీసీ మస్తాన్, అన్సర్ భాష, వైస్ సర్పంచ్ మస్తాన్, మహబూబ్ బాషా, బాబా, అన్వర్ భాష, ఇమ్రాన్, సర్దార్, వాటర్ సమీ, సలీం, జావిద్ భాష, జాకీర్, చెంబకూర్ షంషేర్, రహంతుల్లా, రిజ్వాన్, రోషన్, బిలాల్, సయ్యద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చేందుకు సిద్ధమౌతున్న ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

4.0లో పేద, మధ్య తరగతి ప్రజలకు సరికొత్తగా అన్న క్యాంటీన్లను అందుబాటులో తేనున్నారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. వివిధ పనుల కోసం పట్టణాలకు వచ్చే పేదల ఆకలి తీర్చేందుకు వీలుగా, కేవలం రూ.5కే భోజనం పెట్టే విధంగా అన్నా క్యాంటీన్లకు రూపకల్పన చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని మూసి వేసింది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం, అన్నా క్యాంటీన్లు మళ్లీ తెరవాలని నిర్ణయించడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. చంద్రబాబు ఆదేశాలతో అన్నా క్యాంటీన్ల పనులు వేగవంతం అయ్యాయి. అన్న క్యాంటీన్ల రీ ఓపెన్పై వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ శాఖ అధికారులతో మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. మూడు వారాల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లని ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం చేయాలంటూ అధికారులను మంత్రి ఆదేశించారు. క్యాంటీన్ల నిర్వహణ మళ్లీ ఇస్కాన్కే ఇవ్వాలా లేక టెండర్లు పిలవాలా అనే దానిపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఇస్కాన్ సెంట్రలైజ్డ్ కిచెన్స్ కూడా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయని విమర్శించారు. పేదలు, రోజువారీ కూలీల ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ల లక్ష్యం అన్నారు మంత్రి. గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లని వేరే అవసరాలకు వినియోగించుకుందన్నారు. కండిషన్లో లేని నాటి అన్న క్యాంటీన్ల భవనాలను రెనోవేట్ చేయాలని ఆదేశించామన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను ఏపీ ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబరు 21లోగా 203 క్యాంటీన్లు ప్రారంభించనున్నారు. అయితే ముందుగా మూడు వారాల్లోనే 100 క్యాంటీన్లను ఓపెన్ చేయనున్నారు. మున్సిపల్, కార్పొరేషన్ల కమిషనర్లతో పాటు ప్రజారోగ్య, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను, ఈ ప్రాజెక్టులో భాగస్వాములను చేశారు. గతంలో ప్రారంభించిన క్యాంటీన్ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి.. వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. గతంలో మంజూరుచేసిన 203 క్యాంటీన్ భవనాల్లో 184 వరకు అప్పట్లో పూర్తయ్యాయి. పాత డిజైన్ మేరకు మిగిలిన వాటి నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలని ప్రభుత్వం సూచించింది. దీనితో అధికారులు చర్యలు చేపట్టారు.

# పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

తరువాత సీఎం చంద్రబాబు అమరావతి నుంచి నేరుగా పోలవరం చేరుకున్నారు. తొలుత ఏరియల్ సర్వే నిర్వహించి పోలవరం ప్రాజెక్టును పరిశీలించారు. అధికారంలోకి వచ్చిన 5వ రోజే ప్రాజెక్టును సీఎం చంద్రబాబు సందర్శించారు. అధికారులతో కలిసి ప్రాజెక్టు ప్రాంతంలో కలియతిరిగారు. స్పిల్ వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పరిశీలించారు. ప్రాజెక్ట్ ప్రాంతాన్ని వ్యూపాయింట్ నుంచి సీఎం సందర్శించారు. 22, 23 గేట్ల దగ్గర ప్రాజెక్టును చంద్రబాబు పరిశీలించారు. పోలవరం పనులు జరుగుతున్న తీరును అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. అనంతరం ఎడమగట్టు దగ్గర కుంగిన గైడ్బండ్ ప్రాంతాన్ని సీఎం పరిశీలించారు. పోలవరం కుడి కాల్వను ఎక్కడి వరకు పొడిగించవచ్చు అని అధికారులను ఆరా తీశారు సీఎం చంద్రబాబు. నీటిని గరిష్టంగా ఉపయోగించుకునే అవకాశాలను పరిశీలించాలన్నారు. వైకుంఠపురం వరకు కుడి కాలువను పొడిగించడానికి.. సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు సీఎం.

# జగన్ సభకు వస్తారా రారా...

మొదటి పేజీ తరువాయి

ప్రతిపక్ష నేత.. ఆయన పార్టీ సభ్యులకు సీట్లు కేటాయించటం ఆనవాయితీ. కానీ, ఇప్పుడు ప్రతిపక్ష హోదా దక్కకపోవటంతో జగన్ సీటు సాధారణ ఎమ్మెల్యే తరహాలోనే ఉంటుందని అంచనా వేస్తున్నారు. జగన్ సైతం సభలో తమకు మాట్లాడే అవకాశం ఉండదని ఇప్పటికే చెప్పుకొచ్చారు. కానీ,ప్రతిపక్షం అవసరం కావటంతో జగన్ కు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చి చంద్రబాబు- పవన్ కొత్త సంప్రదాయాన్ని ప్రారంభించే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. స్పీకర్ నిర్ణయం ఏంటి అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ నుంచి ఎన్నికైన 11మంది శాభకు హాజరై ప్రమాణం చేయాల్సి ఉంటుంది. అయితే జగన్ మినహా మిగతా వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. జగన్ మాత్రం సమావేశాలు ముగిసిన తర్వాత ఎమ్మెల్యేగా ప్రమాణం చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీని పైన వైసీపీ నుంచి స్పష్టత రావాల్సి ఉంది. జగన్ సభకు వచ్చినా..2014-19 కాలంలో జరిగిన విధంగానే ఉంటుందని వైసీపీ నేతల అభిప్రాయం. దీంతో..అసలు జగన్ సభకు వస్తారా రారా...వస్తే కూటమి ముఖ్యులు జగన్ విషయంలో ఎలా ఉంటుందీ. జగన్ సీటు విషయంలో స్పీకర్ నిర్ణయం ఏంటనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

# మంగళగిరిలో ఉన్న గంజాయిని 100 రోజుల్లో పూర్తిగా అరికట్టాలి

## – మంత్రి నారా లోకేష్

మొదటి పేజీ తరువాయి

సైతం పాల్గొని మత సామరస్యాన్ని చాటుతున్నారు. ఇవాళ మంగళగిరిలో విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సైతం బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. నేడు మంగళగిరిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మంగళగిరి అంజుమన్ – హిమాయతుల్ ఇస్లాం ఈద్గాలో లోకేష్ బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొనడానికి నారా లోకేష్ వెళ్లారు. అయితే తన భద్రతా విధుల్లో పలువురు ఉన్నతాధికారులు ఉన్న విషయాన్ని నారా లోకేష్ గమనించారు. తనకు ఎప్పుడూ కల్పించే భద్రత కల్పిస్తే చాలని, ఉన్నతాధికారులు తన భద్రతా విధుల్లో పాల్గొనవద్దని వారికి మంత్రి చెప్పారు. ఉన్నతాధికారులు మంగళగిరిలో ప్రధాన సమస్యగా ఉన్న గంజాయి ని 100 రోజుల్లో పూర్తిగా అరికట్టే బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళలకు రక్షణ, శాంతి భద్రతలు, ఇతర ముఖ్యమైన అంశాలపై మాత్రమే ఉన్నతాధికారులు పనిచేయాలని నారా లోకేష్ సూచించారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఒకరికి రెండు పాలసీలు.. క్లెయిమ్ ఎలా?



అమరావతి : హెల్త్ ఇన్సూరెన్స్ ప్రాధాన్యం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇటీవలి కాలంలో వేతన జీవుల్లో చాలా మంది రెండు హెల్త్ పాలసీలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దీనివల్ల అదనపు ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కొన్ని క్లిష్ట పరిస్థితుల్లో చికిత్స వ్యయం బీమా కవరేజీని మించిపోయే ప్రమాదం ఉంటుంది. అలాంటి సందర్భాలను ఒకటికి మించిన పాలసీలతో సులభంగా గట్టెక్కొచ్చు. కానీ, ఒకటి కంటే ఎక్కువ పాలసీలు ఉంటే క్లెయిమ్ ఎలా చేయాలనే విషయంలో చాలా మంది అయోమయాన్ని ఎదుర్కొంటూ ఉంటారు. ఈ విషయంలో నిపుణుల సూచనలు అందించే కథనమిది.

**గతంలో వేరు..**

ఒక వ్యక్తికి ఒకటికి మించిన బీమా సంస్థల నుంచి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు ఉంటే, క్లెయిమ్ మొత్తాన్ని ఆయా సంస్థలు సమానంగా భరించాలనే నిబంధన లోగడ ఉండేది. 2013లో దీన్ని బీమా రంగ నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డీఏఐ) తొలగించింది. దీంతో ఇప్పుడు ఒకటికి మించిన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు కలిగి ఉన్నా కానీ, పాలసీదారు తనకు నచ్చిన చోట లేదంటే రెండు సంస్థల వద్దా క్లెయిమ్ దాఖలు చేసుకోవచ్చు.

**క్లెయిమ్ ఎలా?**

రెండు ప్లాన్లు కలిగిన వారు ఆస్పత్రిలో చేరిన తర్వాత రెండు బీమా సంస్థలకు తప్పనిసరిగా సమాచారం అందించాలి. ఒకటికి మించిన సంస్థల నుంచి హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్లు కలిగి ఉంటే, అప్పుడు ముందుగా ఒక బీమా సంస్థకు ప్రతిపాదనలు పంపిస్తే సరిపోతుంది. నగదు రహిత, రీయింబర్స్‌మెంట్ మార్గాల్లో దేనినైనా వినియోగించుకోవచ్చు.క్లెయిమ్ మొత్తం ఒక హెల్త్ ప్లాన్ కవరేజీ దాటనప్పుడు ఒక బీమా సంస్థ వద్దే దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. కానీ, ఒక పాలసీ కవరేజీకి మించి ఆస్పత్రి బిల్లు వచ్చినప్పుడు, రెండో బీమా సంస్థ వద్ద మిగిలిన మొత్తాన్ని క్లెయిమ్ చేసుకోవాలి. అంతే కానీ, ఒకేసారి ఒకే క్లెయిమ్‌ను రెండు సంస్థల వద్ద దాఖలు చేసేందుకు అవకాశం లేదు. ఉదాహరణకు రూ.5 లక్షల చొప్పున రెండు ప్లాన్లు ఉన్నాయని అనుకుందాం.ఆస్పత్రి బిల్లు రూ.7 లక్షలు వచ్చింది. అప్పుడు తొలుత ఒక సంస్థ వద్ద క్లెయిమ్ దాఖలు చేయాలి. అక్కడి నుంచి వచ్చిన చెల్లింపులు మినహాయించి, అప్పుడు మిగిలిన మొత్తానికి రెండో బీమా సంస్థ నుంచి పరిహారం కోరాలి. ఒక పాలసీలో రూమ్‌రెంట్ పరంగా పరిమితులు ఉండి, దానివల్ల క్లెయిమ్ పూర్తిగా రాని సందర్భాల్లోనూ.. మిగిలిన మొత్తాన్ని రూమ్‌రెంట్ పరిమితులు లేని మరో పాలసీ కింద క్లెయిమ్ చేసుకోవచ్చు.కొన్ని పాలసీల్లో రూమ్ రెంట్, కొన్ని చికిత్సలకు పరిమితులు ఉంటాయి. ముఖ్యంగా గ్రూప్ హెల్త్ ప్లాన్లలో ఇవి చూడొచ్చు. అలాంటప్పుడు రూ.5 లక్షల కవరేజీ ఉన్నప్పటికీ పూర్తి మొత్తం రాకపోవచ్చు. ఉదాహరణకు రూ.7లక్షల ఆస్పత్రి బిల్లుకు సంబంధించి రూ. 5 లక్షల గ్రూప్ పాలసీలో రూ.4 లక్షలే క్లెయిమ్ కింద వచ్చిందని అనుకుంటే.. అప్పుడు మిగిలిన రూ. 3 లక్షలను రెండో పాలసీ కింద రీయింబర్స్‌మెంట్ కోరవచ్చు.ఒక బీమా సంస్థ క్లెయిమ్ దరఖాస్తును తిరస్కరించినా, రెండో బీమా సంస్థను సంప్రదించవచ్చు. వేతన జీవులు పనిచేసే సంస్థ నుంచి గ్రూప్ హెల్త్ ప్లాన్, వ్యక్తిగతంగా ఫ్యామిలీ ఫ్లోటర్ లేదా ఇండివిడ్యువల్ ప్లాన్ కలిగి ఉన్నప్పుడు.. మొదట గ్రూప్ హెల్త్ ప్లాన్ నుంచి క్లెయిమ్‌కు వెళ్లడం మంచి ఆప్షన్. గ్రూప్ హెల్త్ ప్లాన్‌లో క్లెయిమ్ సెటిల్‌మెంట్ సులభంగా ఉంటుంది. క్లెయిమ్ మొత్తం ఒక బీమా పాలసీ కవరేజీ పరిధిలోనే ఉంటే ఒక్క సంస్థ వద్దే క్లెయిమ్‌కు పరిమితం కావాలి. దీనివల్ల రెండో ప్లాన్‌లో నో క్లెయిమ్ బోనస్ నష్టపోకుండా చూసుకోవచ్చు.

**నగదు రహిత చికిత్స**

బీమా సంస్థ నెట్‌వర్క్ పరిధిలోని అన్ని ఆస్పత్రుల నుంచి నగదు రహిత చికిత్స తీసుకోవచ్చు. ఏ ఆస్పత్రిలో అయినా నగదు రహిత చికిత్సకు బీమా సంస్థలు నేడు అవకాశం కల్పిస్తున్నాయి. కాకపోతే ఆస్పత్రి నిషేధిత జాబితాలో లేని వాటికే ఈ సదుపాయం పరిమితమని గుర్తుంచుకోవాలి. రెండు ప్లాన్లలోనూ నగదు రహిత చికిత్సకు వెళ్లొచ్చు. కానీ, ఒక సంస్థ నుంచే నగదు రహిత క్లెయిమ్‌కు ఆస్పత్రులు ప్రాధాన్యం ఇస్తుంటాయి.మిగిలిన మొత్తం కోసం రీయింబర్స్‌మెంట్ విధానానికి వెళ్లాలని సూచిస్తుంటాయి. అలాంటప్పుడు నగదు రహిత విధానంలో గరిష్ట పరిమితి మేరకే ఒక బీమా సంస్థ నుంచి చెల్లింపులు లభిస్తాయి. అప్పుడు మిగిలిన మొత్తాన్ని సొంతంగా చెల్లించి, దాన్ని రాబట్టుకునేందుకు రెండో బీమా సంస్థను సంప్రదించాలి. దీనికోసం మొదట క్లెయిమ్ చేసిన బీమా సంస్థ నుంచి 'క్లెయిమ్ సెటిల్‌మెంట్ సమ్మరీ' తీసుకోవాలి.అలాగే, హాస్పిటల్ బిల్లులు, చికిత్సకు సంబంధించి అన్ని పత్రాల ఫొటో కాపీలను సర్టిఫై (అటెస్టేషన్) చేసి ఇవ్వాలని మొదటి బీమా సంస్థను కోరాలి. వీటితో రెండో బీమా సంస్థ వద్ద రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్ దరఖాస్తు దాఖలు చేసుకోవాలి. రెండు బీమా సంస్థల వద్ద రీయింబర్స్‌మెంట్ విధానంలో క్లెయిమ్ చేసుకోవాలన్నా సరే.. మొదట ఒక సంస్థ వద్ద క్లెయిమ్ దాఖలు చేయాల్సి ఉంటుంది.ఇందుకోసం ఆస్పత్రి నుంచి అన్ని బిల్లుల కాపీలు, డిశ్చార్జ్ సమ్మరీ, ల్యాబ్ రిపోర్ట్‌లు తీసుకుని బీమా సంస్థకు సమర్పించాలి. క్లెయిమ్ ఆమోదం అనంతరం, క్లెయిమ్ సెటిల్‌మెంట్ సమ్మరీతోపాటు, అన్ని డాక్యుమెంట్ల ఫొటో కాపీలతో రెండో సంస్థ వద్ద రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్ దాఖలు చేసుకోవాల్సి ఉంటుంది. రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్ దాఖలుకు కాలపరిమితి ఉంటుంది. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత 15–30 రోజులు దాటకుండా క్లెయిమ్ దాఖలు చేసుకోవాలి.

**ఒకరికి ఎన్ని ప్లాన్లు?**

అసలు ఒకటికి మించి హెల్త్ పాలసీలు ఎందుకు? అనే సందేహం రావచ్చు. ఒక్కొక్కరి అవసరాలే దీన్ని నిర్ణయిస్తాయి. ప్రైవేటు రంగంలో పనిచేసే వారికి పనిచేస్తున్న సంస్థ నుంచి గ్రూప్ హెల్త్ కవరేజీ సాధారణంగా ఉంటుంది. ఉన్నట్టుండి ఉద్యోగం నుంచి తప్పుకోవాల్సి వచ్చినా లేదంటే ఉద్యోగం కోల్పోయిన సందర్భాల్లో.. తిరిగి ఉపాధి లభించేందుకు కొంత సమయం పట్టొచ్చు.కంపెనీలు కల్పించే గ్రూప్ హెల్త్ కవరేజీ.. ఉద్యోగానికి రాజీనామా చేయడంతోనే ముగిసిపోతుంది. అందుకే వ్యక్తిగతంగా మరో ప్లాన్ కలిగి ఉంటే, ఉద్యోగం లేని సమయంలోనూ ఉపయోగపడుతుంది. వైద్య చికిత్సల వ్యయాలు గణనీయంగా పెరిగిపోతున్న తరుణంలో రెండు ప్లాన్లను కలిగి ఉండడం మంచి నిర్ణయమే అవుతుంది. లేదంటే బేస్ ప్లాన్ ఒకటి తీసుకుని, దానిపై మరింత మెరుగైన కవరేజీతో సూపర్ టాపప్ ప్లాన్ జోడించుకోవడం మరొక మార్గం.

**రీయింబర్స్‌మెంట్‌కు కావాల్సిన డాక్యుమెంట్లు**

డిశ్చార్జ్ సమ్మరీ, నగదు/కార్డు ద్వారా చెల్లింపులకు సంబంధించి రసీదులు, ల్యాబ్ రిపోర్ట్‌లు, వైద్యులు రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్లు, ఎక్స్‌రే ఫిల్మ్‌లు, క్లెయిమ్ సెటిల్‌మెంట్ సమ్మరీ.

**ఏడాదిలో ఎన్ని క్లెయిమ్‌లు?**

ఏడాదిలో ఎన్ని క్లెయిమ్‌లు అన్న దానితో సంబంధం లేకుండా, గరిష్ట బీమా కవరేజీ పరిధిలో ఎన్ని విడతలైనా పరిహారం పొందొచ్చు. కొన్ని బీమా సంస్థలు క్లెయిమ్‌ల సంఖ్య పరంగా పరిమితులు విధించొచ్చు. కనుక పాలసీ వర్డింగ్స్ డాక్యుమెంట్‌ను తప్పకుండా చదివి ఈ సందేహాన్ని నివృత్తి చేసుకోవాలి.

**రెండు రకాల పాలసీలు**


హెల్త్ ఇన్సూరెన్స్ సాధారణంగా రెండు రకాలు. ఇండెమ్నిటీ ఒక రకం అయితే, ఫిక్స్‌డ్ బెనిఫిట్‌తో కూడినవి రెండో రకం. ఇండెమ్నిటీ పాలసీలు ఆస్పత్రిలో చేరి తీసుకునే చికిత్సలతోపాటు.. ఎంపిక చేసిన డేకేర్ ప్రొసీజర్స్ (చికిత్స తర్వాత అదే రోజు విడుదలయ్యేవి)కు మాత్రమే కవరేజీ ఇస్తాయి. ఇక క్రిటికల్ ఇల్‌నెస్ పాలసీలను ఫిక్స్‌డ్ బెనిఫిట్ పాలసీలుగా చెబుతారు.ందులో కేన్సర్, గుండె జబ్బులు, మూత్ర పిండాల వైఫల్యం, కాలేయ వైఫల్యం తదితర తీవ్ర వ్యాధుల్లో ఏదైనా నిర్ధారణ అయిన వెంటనే నిర్ణీత పరిహారాన్ని బీమా సంస్థలు ఒకే విడత చెల్లించేస్తాయి. కనుక క్లెయిమ్ విషయంలో ఈ రెండింటి పరంగా గందరగోళం అక్కర్లేదు.ఇండెమ్నిటీ ప్లాన్, క్రిటికల్ ఇల్‌నెస్ ప్లాన్ రెండూ కలిగిన వారు.. ఏదైనా తీవ్ర వ్యాధి (క్రిటికల్ ఇల్‌నెస్) బారిన పడినప్పుడు ఇండెమ్నిటీ ప్లాన్ కింద కవరేజీ పొందొచ్చు. అలాగే, వ్యాధి నిర్ధారణ పత్రాలతో క్రిటికల్ ఇల్‌నెస్ ప్లాన్ కింద క్లెయిమ్ దాఖలు చేసి పూర్తి ప్రయోజనాన్ని అందుకోవచ్చు. దీనివల్ల ఆయా వ్యాధులకు సంబంధించి ఎదురయ్యే భారీ వ్యయాలను తట్టుకోవడం సాధ్యపడుతుంది.

**టాపప్, సూపర్ టాపప్ ప్లాన్లు**

ఇక హెల్త్ ఇన్సూరెన్స్‌లో టాపప్, సూపర్ టాపప్ ప్లాన్లు కూడా ఉంటాయి. ఇందులో సూపర్ టాపప్ ఎక్కువ అనుకూలం. ఇవి డిడక్షన్ క్లాజుతో వస్తాయి. ఉదాహరణకు రూ.5 లక్షల కవరేజీతో హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్ తీసుకున్న వారు, రూ.50 లక్షల సూపర్ టాపప్ ప్లాన్ కూడా జోడించుకున్నారని అనుకుందాం.ఆస్పత్రి బిల్లు మొదటి రూ.5 లక్షలు దాటిన తర్వాతే సూపర్ టాపప్ ప్లాన్ కింద కవరేజీ పొందగలరు. రూ.50 లక్షల వరకు బిల్లు ఎంత వచ్చినా సరే.. మొదటి రూ.5 లక్షలకు సూపర్ టాపప్‌లో పరిహారం రాదు. దాన్ని సొంతంగా భరించడం లేదంటే బేస్ ప్లాన్ నుంచి కవరేజీ తీసుకోవాల్సి ఉంటుంది. నేరుగా రూ.50 లక్షల బేస్ ఇండెమ్నిటీ ప్లాన్‌తో పోల్చితే.. రూ.5–10 లక్షల మేర బేస్ ప్లాన్ తీసుకుని, 50 లక్షలకు సూపర్ టాపప్ తీసుకోవడం వల్ల ప్రీమియం భారం కొంత తగ్గుతుంది.

# పాలస్తీనియన్లకు భారీ ఊరట.. ఇజ్రాయెల్‌కు కీలక ప్రకటన

జెరూసలేం: ఇజ్రాయెల్–హమాస్ యుద్ధంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దక్షిణ గాజాలోని రఫాలో కాల్పుల విషయంలో ఇజ్రాయెల్ మరో కీలక ప్రకటన చేసింది. రఫాలో పగటి పూట(దాదాపు 11 గంటల పాటు) కాల్పుల విరమణ ప్రకటిస్తున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొంది.దీంతో, గాజా ప్రజలకు మానవతాసాయం అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది.కాగా, రఫాలో పగటిపూట యుద్ధానికి విరామం ఇవ్వనున్నట్టు ఇజ్రాయెల్ తెలిపింది. పాలస్తీనియన్లకు మానవతా సాయం అందించేందు ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు కాల్పుల విరామం ప్రకటించింది. ఇక, ఈ విషయాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్(ఐడీఎఫ్) ఆదివారం తెలిపింది. ఇజ్రాయెల్ నిర్ణయంతో కొన్ని వారాలుగా మానవతా సాయం అందక ఇబ్బందులు పడుతున్న గాజా ప్రజలకు ఊరట లభించింది.అయితే, దక్షిణ గాజాలోని రఫా ప్రాంతంలో 12 కిలోమీటర్ల మేర విస్తరించిన ఉన్న రోడ్డు వెంబడి మాత్రమే కాల్పుల విరమణ కొనసాగనుంది. ఇక, తదుపరి నోటీసులు ఇచ్చే వరకు కాల్పులు విరామం కొనసాగనున్నట్టు ఐడీఎఫ్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కెరోమ్ షాలోమ్ క్రాసింగ్ దగ్గర వేచి




ఉన్న ట్రక్కులు సురక్షితంగా సలాహ్–అల్–దిన్ రోడ్డు మార్గం నుంచి ప్రయాణించగలవు. దీంతో రఫా ప్రాంతానికే కాకుండా ఉత్తర గాజాతో? పాటుగా మరికొన్ని ప్రాంతాలకు కూడా మానవతాసాయం అందనుంది.ఇదిలాఉండగా.. ఇజ్రాయెల్ ప్రకటనను సంకీర్ణ ప్రభుత్వంలోని కొందరు నేతలు ఖండిస్తున్నారు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వంపై ప్రత్యర్థులు విరుచుకుపడుతున్నారు. మానవతా సాయం అందివ్వడానికి యుద్ధానికి విరామం ఇవ్వడమేంటని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్–హమాస్ దాడుల నేపథ్యంలో శనివారం ఎనిమిది

# ఫేక్ వెబ్సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 17 : ఫేక్ వెబ్సైట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల రూరల్ సిఐ శ్రీ హరి తెలిపారు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు సూర్యలంక వద్దగల ఏపి టూరిజం వారిచే నడుపబడుతున్న హరిత రిసార్ట్స్ పేరు మీదుగా హరిత బీచ్ రిసార్ట్స్ సూర్యలంక అనే పేరుతోనే ఒక తప్పుడు వెబ్ సైట్ ను ఆన్ లైన్ లో నమోదు చేశారని ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా కొంతమంది వ్యక్తులు ఆన్ లైన్ లో హరిత రిసార్ట్స్ లో రూం బుక్ చేసుకునే క్రమంలో ఈ ఫేక్ వెబ్సైట్లోకి వెళ్లి లాగిన్ అవుతూ వాళ్లతో వాట్సప్ లో చాట్ చేస్తూ రూమ్ లను బుక్ చేసుకుని ఫేక్ వెబ్ సైట్ కు లింక్ చేసి ఉన్న ముద్దాయిల అకౌంట్ లో డబ్బులు కట్టి మోసపోవడం జరిగిందని సూర్యలంక హరిత రిసార్ట్ మేనేజర్ అశోక్ ఫిర్యాదు మేరకు తప్పుడు వెబ్ సైట్ తయారుచేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి ఎవరైనా సూర్యలంక హరిత రిసార్ట్ లో రూము లు ఆన్ లైన్ లో బుక్ చేసుకోవాలనుకునే వారు ఆంధ్రప్రదేశ్ టూరిజం డిపార్ట్మెంట్ తరఫున నిర్వహిస్తున్న నిజమైన సైట్ లో మాత్రమే బుక్ చేసుకోవలసినది గా ఆయన తెలిపారు. ఆన్ లైన్ ట్రాన్సాక్షన్ చేసే క్రమంలో ప్రజలు ఆపరేట్ చేస్తున్న వెబ్ సైట్ అసలైనదా లేదా నకిలీదా అని ముందుగా నిర్ధారించుకొని తరువాత మాత్రమే ఆ వెబ్ సైట్ లో మీ మీ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. లేనియెడల చిన్నచిన్న తొందరపాటు నిర్ణయాల వల్ల విలువైన మీ యొక్క కష్టార్జితాన్ని మోసగాళ్ళ చేతిలో పెట్టాల్సి వస్తుంది కాబట్టి ప్రతిఒక్కరు జాగ్రత్త వహించవలసిందిగా ఆయన తెలిపారు.

# ఆంధ్ర ఉద్యోగులను అనుమతించొద్దు




హైదరాబాద్: తెలంగాణ సచివాలయంలోకి ఆంధ్రా ఉద్యోగుల రాకపై రగడ మొదలయ్యింది. ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌ఫర్స్ ఫైల్‌కు సిఎం రేవంత్ ఆమోదం తెలపవద్దని సచివాలయ ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ఎపి నుంచి తెలంగాణకు ఎస్ఓ, ఏఎస్ఓ స్థాయి ఉద్యోగులు తెలంగాణలో పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోసం దరఖాస్తు పెట్టుకోవడం కూడా ప్రస్తుతం సమస్య మరింత ముదిరింది. దీంతోపాటు తెలంగాణలో భర్త పనిచేస్తే భార్య ఎపిలో పనిచేస్తుంటే వారు కూడా తెలంగాణలో పనిచేయడానికి దరఖాస్తు పెట్టుకున్నారు. ఇలా సుమారుగా 1500ల మంది ఉద్యోగులు తెలంగాణ సచివాలయంతో పాటు గ్రేటర్ పరిధిలో పనిచేయడానికి దరఖాస్తు పెట్టుకోవడంతో ఉద్యోగ సంఘాల నాయకులు సిఎం రేవంత్, మంత్రి పొన్నం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు.

**డిప్యూటేషన్‌పై వివిధ సెక్షన్లలో:** 8 సంవత్సరాల క్రితం రాష్ట్ర సచివాలయంలో కొన్ని ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు ఉమ్మడి ఎపిలో పనిచేసిన కొంతమంది ఉద్యోగులను సచివాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా, డిపిఓలుగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టుల పద్ధతిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. సుమారుగా 210 మంది ఉద్యోగులు సచివాలయంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్నారు. దీంతోపాటు 2018–, 2019 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ నుంచి కొంత మంది రెగ్యులర్ ఉద్యోగులు తెలంగాణ సచివాలయంలో పనిచేయడానికి డిప్యూటేషన్‌పై వచ్చి సచివాలయంలోని వివిధ సెక్షన్లలో పని చేస్తున్నారు. ప్రస్తుతం వీరి గడువు అయిపోయినా ఎపికి వెళ్లకుండా ఇక్కడే తిష్టవేసి సచివాలయం లేదా తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసేలా చక్రం తిప్పుతున్నట్టుగా సమాచారం.అయితే వీరికి కొందరు సచివాలయంలో పనిచేసే ఉన్నతాధికారులు అండగా ఉండి వారిని ఇక్కడే కొనసాగేలా ఫైల్‌ను మూవ్ చేసి ఆ ఫైల్‌ను సిఎంకు పంపించినట్టుగా తెలిసింది. ప్రస్తుతం ఔట్‌సోర్సింగ్ కింద 210 మంది (ఎపికి చెందిన వారు) ఇక్కడ పనిచేస్తుండగా మరో 100 నుంచి 150 మంది పర్మినెంట్ ఉద్యోగులు సచివాలయంతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్నారని వారంతా రానున్న రోజుల్లో ఇక్కడే ఉంటే తెలంగాణ ఉద్యోగులకు తీవ్రనష్ట వాటిల్లుతుందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కవని వీరివల్ల ఎపి నుంచి చాలామంది ఉద్యోగులు తెలంగాణకు రావడానికి ఆసక్తి చూపుతున్నారని ఉద్యోగ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

**మరో 1,500 మంది ఉద్యోగులు తెలంగాణలో పనిచేయ డానికి :** ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఈ విషయాన్ని సిఎం, మంత్రుల దృష్టికి ఉద్యోగుల సంఘ నాయకులు తీసుకెళ్లారు. ప్రస్తుతం ఎపి నుంచి తెలంగాణకు రావడానికి రెగ్యులర్ ఉద్యోగుల్లో 87 మంది ఉద్యోగులు సచివాల యానికి రావడం కోసం గతంలో దరఖాస్తులు పెట్టుకున్నారు. వాళ్లలో ఒక జేఎస్, ఇద్దరు డిఎస్‌లు, 11 మంది సహాయ కార్యదర్శులు, 40 మంది సెక్షన్ ఆఫీసర్లు, 19 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు, ఆ కిందిస్థాయి ఉద్యోగులు ఉన్నారు. తెలంగాణాకు రావడం కోసం దరఖాస్తు చేసుకున్న ఈ 87 మందిలో 10 మంది మాత్రమే ఇక్కడి స్థానికత ఉన్నవాళ్లు ..మిగిలిన వాళ్లంతా ఆంధ్రప్రదేశ్‌కు చెందినవాళ్లేనని తెలంగాణ ఉద్యోగులు పేర్కొంటు న్నారు. అదే సమయంలో తెలంగాణ నుంచి ఆంధ్రాకు వెళ్లడానికి కేవలం ఒక్క దరఖాస్తు మాత్రమే తెలంగాణ ప్రభుత్వానికి వచ్చిన ట్టుగా సమాచారం. ఈ 87 మంది ఉద్యోగులను ఎపి నుంచి తెలంగాణకు తీసుకుంటే మరో 1,500 మంది ఉద్యోగులు తెలంగాణకు రావడాని కి సిద్ధంగా ఉన్నారని వారి దరఖాస్తులు కూడా ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వానికి చేరాయని కొందరు ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు కొందరు ఉన్నతాధికారుల కనుసన్న ల్లోనే ఈ తతంగం అంతా జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని తెలంగాణ ఉద్యోగసంఘాల నాయకులు కోరుతున్నారు.

# కందుక పర్వతంపై మురుడేశ్వరుడు.. ఆ ఇతిహాసమేంటో తెలుసా ?

అమరావతి : భారతదేశంలో జ్యోతిర్లింగాలతో పాటు.. భక్తుల పూజలందుకుంటోన్న శైవక్షేత్రాలెన్నో ఉన్నాయి. వాటిలో ఒకటి మురుడేశ్వర లోని శివాలయం.ఉత్తర కన్నడ జిల్లా భట్కల్ తాలూకాలోని పట్టణంలో అరేబియా సముద్రానికి ఒడ్డున ఉంది ఈ పుణ్యక్షేత్రం. ప్రపంచంలోనే అతిపొడవైన శివుని విగ్రహం.. భక్తులను ఆకట్టుకుంటోంది. మురుడేశ్వర ఆలయం వెనుక ఓ చరిత్ర ఉంది. రావణాసురుడు ఆత్మలింగం కోసం అంకుఠితమైన శివతపస్సు చేసి ఆ లింగాన్ని పొందుతాడు కదా. ఆ ఆత్మలింగాన్ని భూలోకానికి తీసుకొస్తాడు.అయితే.. శివుడు ఆత్మలింగాన్నిచ్చే ముందు.. దానిని భూమ్మీద పెట్టరాదని, పెడితే అది స్థాపితమై.. అక్కడే ఉండిపోతుందని చెబుతాడు శివుడు. ఆ లింగాన్ని రావణాసురుడు లంకలో ప్రతిష్టిస్తే.. ప్రపంచంలో ప్రతికూల చర్యలు జరుగుతాయని గ్రహించిన దేవతలంతా.. ఆ కార్యానికి ఆటంకం కలిగించాలని విష్ణుమూర్తిని వేడుకుంటారు. తన మాయాశక్తితో విష్ణుమూర్తి.. సూర్యాస్తమయం అయ్యేలా చేస్తాడు. ఇంతలో నారదుడు వినాయకుడికి విషయం చెప్పగా.. ఆయన భూలోకానికి వెళ్తాడు.సూర్యాస్తమయం కావడంతో.. సంధ్య వార్చుకోవాలని చూస్తాడు. చేతిలో ఉన్న ఆత్మలింగాన్ని నేలపై పెడితే అది స్థాపితమవుతుందని గుర్తొచ్చి.. సమీపంలో ఒక పిల్లాడు కనిపిస్తే.. ఆత్మలింగాన్ని అతని చేతిలో పెడతాడు రావణుడు. సంధ్యవార్చుకుని వచ్చేవరకూ లింగాన్ని కింద పెట్టొద్దని చెబుతాడు. తాను మోయలేనపుడు మూడుసార్లు పిలుస్తానని, ఆ తర్వాత లింగాన్ని కింద పెట్టేస్తానంటాడు. సరే అని చెప్పి సంధ్యవార్చుకునేందుకు వెళ్తాడు రావణుడు.ఆత్మలింగం లంకలో ప్రతిష్టించకుండా చేయాలి కాబట్టి.. పిల్లాడుగా వెళ్లిన వినాయకుడు తాను మోయలేకపోతున్నానంటూ శివలింగాన్ని



నేలపై పెట్టేస్తాడు. దీంతో ఆత్మలింగం అక్కడే భూస్థాపితం. ఆ ప్రాంతమే గోకర్ణ. ఇంతలో విష్ణుమూర్తి సూర్యాస్తమయ మాయను తొలగించడంతో.. రావణుడికి కోపమొచ్చి.. ఆత్మలింగం పై భాగాన్ని విచ్ఛిన్నం చేస్తాడు. ఆత్మలింగంపై కవచాన్ని విసిరేస్తే గోకర్ణకు 23 కిలోమీటర్ల దూరంలోని సజ్జేశ్వర ప్రాంతంలో పడుతుంది. లింగం పై నున్న మూతను విసరేస్తే.. గోకర్ణకు 27 కిలోమీటర్ల దూరంలోనున్న గుణేశ్వరలో పడుతుంది.లింగపైన ఉన్న వస్త్రాన్ని విసిరేస్తే.. అది కందుక పర్వతంపై ఉన్న మృదేశ్వరలో పడుతుంది. అదే కాలక్రమేణా మురుదేశ్వరగా పేరొందింది. ఆలయానికి మూడు వైపులా అరేబియా సముద్రం ఉంటుంది. గాలిగోపురం 20 అంతస్తుల ఎత్తులో ఉంటుంది. ఈ ఆలయం వెనుక మురుడేశ్వర కోట ఉంటుంది. ప్రధాన ఆకర్షణగా ఉన్న శివుడి విగ్రహం ఎత్తు 123 అడుగులు. శివమొగ్గకు చెందిన కాశీనాథ్, కొడుకు శ్రీధర్ సహా శిల్పులు కలిసి విగ్రహాన్ని కోటిరూపాయల ఖర్చుతో చెక్కింది. విగ్రహంపై సూర్యరశ్మి పడినపుడు అది మెరుస్తూ కనిపిస్తుంది.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# కరివేపాకులు ఆరు నెలలు వరకు నిల్వ ఉండాలంటే..! ఇలా చేయండి



అమరావతి : కరివేపాకులు కూరల్లో వేస్తే దాని రుచే వేరు. కరివేపాకుతో పెట్టే పోపు దగ్గర నుంచి పులుసులు వరకు అది ఉంటే ఏ రెసిపీ అయినా ఘుమఘుమలాడిపోవాల్సిందే. అలాంటి కరివేపాకుని నిల్వ చేసుకోవడం కాస్త కష్టంగా ఉంటుంది.ఎలా అయినా కనీసం నాలుగు రోజులు అవ్వంగానే నెమ్మదిగా గోధుమ వర్ణంలోకి వచ్చి వాసన పోయి..క్రమేణ ఆకుపచ్చదనం కూడా తగ్గిపోతుంది. ఎలా అయినా.. అబ్బా..! వీటిని నిల్వ చేయడం కష్టం రా బాబు అనుకుంటారు చాలామంది గృహిణులు. అందుకే చాలమంది వీటిని డ్రైగా చేసి పొడిరూపంలోనూ లేదా ఇతర విధాలుగా నిల్వ చేసుకుని కూరల్లో ఆ ఫ్లేవర్ వచ్చేలా చేస్తారు. అయితే ఆ సమస్యలన్నింటికి చెక్‌పెట్టేలా తాజాగా నిల్వ చేసుకునే సరికొత్త ట్రిక్ నెట్టింట తెగ వైరల్? అవుతోంది. అదేంటంటే.కరివేపాకులు నిల్వ చేయడం అంత ఈజీ కాదు. కానీ ఈ ట్రిక్ ఫాలో అయితే ఆకులు కలర్ మారకుండా, వాటి వాసన కూడా ఏ మాత్రం పోకుండా చక్కగా తాజాగా ఉంచుకోవచ్చు. ఏకంగా ఇలా ఆరునెలలపాటు నిల్వ చేసుకోవచ్చుట. అదేంటంటే..ఒక ఖాళీ ఐస్ ట్రైని తీసుకుని అందులో కరివేపాకు కొమ్మలు నుంచి వేరు చేసిన ఆకులను మూడు లేదా నాలుగు చొప్పున ఆకులను ట్రైలో పెట్టుకుంటూ వచ్చి దానిలో నీళ్లు పోయాలి.ఆ ట్రైని డీప్ ఫ్రిడ్జ్‌లో పెట్టాలి అంతే అవన్నీ గడ్డకట్టేసిన క్యూబ్‌లు మాదిరిగా అయిన తర్వాత బయటకు తీసి జిప్ లాక్ బ్యాగ్‌లో ఆ క్యూబ్‌లు వేసుకుని ఫ్రిడ్జ్‌లో భద్రపర్చుకోవాలి. కావాల్సినప్పుడు ఆ బ్యాగ్ ఫ్రిడ్జ్‌లోంచి తీసి ఆ క్యూబ్‌లను ఓ గిన్నెలో వేసి దానిలో కొద్దిగా గోరు వెచ్చని నీళ్లు వేసి కాసేపటి తరువాత చూస్తే తాజా కరివేపాకులు నీటిపై తేలుతూ కనిపిస్తాయి. అవి జస్ట్ ఇప్పుడే చెట్టునుంచి తెంపిన ఆకుల్లా తాజాగా కనిపిస్తాయి. వాటి వాసన కూడా పోదు.ఇలా ఆరునెలలపాటు సులభంగా నిల్వ చేసుకోవచ్చుట. ఇది ఎక్కువగా శీతాకాలంలో ఉపయోగపడుతుందట. అయితే ఈ వీడియోని చూసిన నెటిజన్లు.. ఇలాంటి ట్రిక్ విదేశాల్లో ఉండే వారికి చాలా అద్భుతంగా ఉపయోగపడుతుందని అంటున్నారు. అంతేగాదు జిప్‌లాక్ బ్యాగ్‌లో పుదీనా, కొత్తిమీర, పార్స్లీ ఆకులు ఉంచితే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయని చెబుతున్నారు.

# అరుణాచలం గిరి ప్రదక్షిణ కోసం ఆర్టీసీ బస్సు సర్వీసులు



అమరావతి : అరుణాచల గిరి ప్రదక్షణ కోసం ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడుపుతోంది. ఈనెల 22న జ్యేష్ట పౌర్ణమి సందర్భంగా పుణ్యక్షేత్రం అరుణాచలం గిరి ప్రదక్షిణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ (ఏపీఎస్‌ఆర్టీసీ) ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. ఈ సర్వీసులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తమిళనాడులోని అరుణాచలానికి నడపనున్నట్లు ఆర్టీసీ తెలిపింది. భక్తులందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది. ఈ నెల 20న మధ్యాహ్నం 12 గంటలకు తుని నుంచి బయలుదేరి శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం పుణ్యక్షేత్రాల్లో దర్శనం చేసుకున్న తరువాత అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్తుంది. గిరి ప్రదక్షిణ అనంతరం కంచి, విజయవాడ పుణ్యక్షేత్రాలు దర్శనం చేసుకుంటారు. 23 ఉదయం తునికి చేరుకుంటారు. ఈ బస్సులో ప్రయాణం చేసేందుకు ఒక్కొక్కరికి రూ. 3,500 టికెట్ చార్జి నిర్ణయించారు. టికెట్ రిజర్వ్ చేసుకునేవారు డిపో కార్యాలయంలో సంప్రదించాల్సి ఉంటుంది. వివరాలకు 7382913216, 7330651904, 7382913016 ఫోన్ నంబర్లను సంప్రదించాలి. మచిలీపట్నం నుంచి 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఆర్టీసీ స్పెషల్ బస్సు సర్వీస్ బయలుదేరుతుంది. ఈ సర్వీసు మచిలీపట్నం నుంచి రేపల్లె మీదుగా శ్రీకాళహస్తి, కాణిపాకం, అర్ధవీడు, సిరిపురం మీదుగా అరుణాచలం చేరుతుంది. 22వ తేదీ పౌర్ణమి రోజున దైవదర్శనం, అరుణాచల గిరి ప్రదక్షిణ చేసుకుని అనంతరం కంచి, విష్ణుకంచి, కామాక్షమ్మ గుడి, బంగారు బల్లి, తిరుత్తణి దర్శించుకుని 24వ తేదీన మచిలీపట్నం చేరుకుంటారు. ఆన్‌లైన్ ద్వారా ఏపీఆర్టీసీ వెబ్‌సైట్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. టిక్కెట్టు ధర రూ. 3,000గా నిర్ణయించారు. మచిలీపట్నం బస్ కాంప్లెక్స్ రిజర్వేషన్ కౌంటర్ సెల్ నంబర్ 8808807789ను సంప్రదించాలి. పీలేరు నుంచి అరుణాచలానికి ఈనెల 21న ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సు సర్వీసులను ఆర్టీసీ నడుపుతోంది. ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీస్ టిక్కెట్టు ధర రూ. 700 కాగా, ఆర్డినరీ బస్ సర్వీస్ టిక్కెట్టు ధర రూ. 650 నిర్ణయించారు. ఎక్స్‌ప్రెస్ బస్సు ఈనెల 21న మధ్యాహ్నం 1 గంటలకు పీలేరు నుంచి బయలుదేరుతోంది. ఆర్డినరీ బస్సు తెల్లవారుజామున 5 గంటలకు బయలుదేరుతుంది. అరుణాచలంలో ఆలయ దర్శనం, గిరిప్రదక్షిణ అనంతరం బస్సు తిరిగి పీలేరుకు బయలుదేరుతుంది. వివరాల కోసం కె.వి రమణ 7893152748 నంబర్‌ను సంప్రదించాలి. రాజంపేట నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీస్‌ను ఆర్టీస్ అందుబాటులోకి తెచ్చింది. ఈనెల 21న పౌర్ణమిని పురస్కరించుకుని రాజంపేటనుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్ నడుపుతున్నారు. 21న రాజంపేట బస్సు కాంప్లెక్స్ నుంచి ఉదయం 6 గంటలకు బస్సు బయలుదేరుతుంది. టిక్కెట్లు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. అలాగే సత్తెనపల్లి నుంచి అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఆర్టీసీ ఏర్పాటు చేసింది. సత్తెనపల్లి బస్ కాంప్లెక్స్ నుంచి ఈనెల 21 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి, 22న అరుణాచలం, గిరి ప్రదక్షిణ, దర్శనం తరువాత అదే రోజు సాయంత్రం కంచి మీదుగా 23న ఉదయం మళ్లీ సత్తెనపల్లికి చేరుకుంటుంది. టిక్కెట్టు ధర రానుపోను రూ. 2,000 ఉంటుంది. టిక్కెట్లును ఆన్‌లైన్‌లో ఏపీఎస్‌ఆర్టీసీ వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చు.

# ఆఫీసులకు లేటుగా వస్తే.. ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం హెచ్చరిక

ఢిల్లీ: కార్యాలయాలకు ఆలస్యంగా వచ్చే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. దీనికి అనుగుణమైన ఆదేశాలు ఇప్పటికే ఉన్నతాధికారులకు అందాయి. కొందరు ఉద్యోగులు బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ (ఏఈబీఏఎస్)లో హాజరు నమోదు చేయకపోవడం, మరికొందరు ఉద్యోగులు నిత్యం ఆఫీసుకు ఆలస్యంగా రావడం జరుగుతోంది. దీనిపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వ ఈ విధమైన ఆదేశాలు జారీచేసింది. సిబ్బంది మంత్రిత్వ శాఖ తాజాగా మొబైల్ ఫోన్ ఆధారిత ప్రమాణీకరణ వ్యవస్థను ఉపయోగించాలని ఉన్నతాధికారులకు సూచించింది. ఏఈబీఏఎస్ అమలు తీరును సమీక్షించిన ప్రభుత్వానికి దీని అమలులో అలసత్వం కనిపించింది. దీనిని సీరియస్‌గా తీసుకున్న మంత్రిత్వ శాఖ అన్ని ప్రభుత్వ విభాగాల సిబ్బంది హాజరు నివేదికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని నిర్ణయించింది. కొందరు ఉద్యోగులకు కార్యాల యానికి ఆలస్యంగా రావడం, త్వరగా బయలుదేరడం అలవాటుగా మారిందని, దీనిని నియంత్రించాలని ప్రభుత్వం ఉన్నతాధికారులను కోరింది. ఈ నిబంధనలు పాటించనివారిపై కఠిన చర్యలు తీసుకోవాలని



సూచించింది. అప్పుడే ఏఈబీఏఎస్‌లో రిజిస్టర్డ్, యాక్టివ్ ఉద్యోగుల మధ్య ఎలాంటి తేడాలు ఉండవని ప్రభుత్వం అన్ని శాఖల కార్యదర్శులకు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. సంబంధిత సీనియర్ అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలను పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, డిఫాల్టర్లను గుర్తించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. కార్యాలయానికి సిబ్బంది ఎవరైనా ఆలస్యంగా వస్తే, దానిని హాఫ్-డే క్యాజువల్ లీవ్‌గా పరిగణించాలని సూచించింది. నెలలో ఒకటి లేదా రెండుసార్లు, న్యాయమైన కారణాలతో ఆలస్యంగా కార్యాలయానికి ఎవరైనా సిబ్బంది వస్తే అధికారులు వారిపై చర్యలు తీసుకోవల్సిన అవసరం లేదని ప్రభుత్వం పేర్కొంది.

# ఎన్నికల్లో గెలిస్తే.. అమెరికా నుంచి వారిని సాగనంపుతా: ట్రంప్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తాను మళ్లీ గెలిస్తే.. దేశ చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ చేపడతానని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తనకు ఓటు వేస్తే.. రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాదులను దేశం నుంచి తరిమికొడతానని మిషిగాన్‌లో నిర్వహించిన ప్రచారంలో వ్యాఖ్యానించారు. ఐసిస్‌తో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న ఎనిమిది మందిని అమెరికా అధికారులు శనివారం అరెస్టు చేసిన వేళ ట్రంప్ ఈమేరకు మాట్లాడారు. "మన దేశం ఇప్పుడు పడినంత ప్రమాదంలో ఎప్పుడూ లేదు. వేలాది మంది ఉగ్రవాదులు ప్రవేశిస్తున్నారు. దీనికి అనేక ఏళ్లపాటు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో.. నవంబర్‌లో జరగనున్న ఎన్నికల్లో ఓటరు ఛాయిస్ సుస్పష్టం. వేలాదిమంది రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాదులను దేశంలోకి అనుమతించే అధ్యక్షుడు కావాలా? లేదా అటువంటి వారిని దేశం నుంచి బయటకు పంపించే అధ్యక్షుడు కావాలా? అనేది నిర్ణయించుకోండి" అని ట్రంప్ తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి రోజు నుంచే దేశ చరిత్రలో అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్‌ను మొదలుపెడతానన్నారు. ఇలా చేయడం తప్ప మరో



మార్గం లేదని చెప్పారు. అగ్రరాజ్యంలోకి వలసలు పోటెత్తుతున్నాయంటూ రిపబ్లికన్లు ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. వలసదారులు అమెరికాకు రావడాన్ని డెమోక్రటిక్ నేత, దేశాధ్యక్షుడు జో బైడెన్ సులభతరం చేశారని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే అనేక సందర్భాల్లో ట్రంప్ తన వలసల వ్యతిరేక విధానాలను ఓటర్ల ముందు ఉంచారు. వలసదారులను పూర్తిగా తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# జగన్ ఇంటి కూల్చివేత..రంగంలోకి దిగిన లేడీ బాస్ ?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి వరుసగా షాక్ లు తగులుతున్నాయి. ఏపీలో దారుణంగా ఓడిపోయిన జగన్మోహన్ రెడ్డికి తెలంగాణలో. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. హైదరాబాద్లోని లోటస్ పాండ్ దగ్గర జగన్మోహన్ రెడ్డి ఇల్లు ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఇంటి ముందు ఉన్న... సెక్యూరిటీ గదులను కూల్చేసింది జిహెచ్ఎంసి. అసలు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా... దౌర్జన్యంగా వచ్చి జిహెచ్ఎంసి అధికారులు... జగన్ ఇంటి ముందు ఉన్న గదులను.. నేలమట్టం చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వార్త రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయింది. అయితే ఈ సంఘటన గురించి సీఎం రేవంత్ రెడ్డికి ఎలాంటి సమాచారం లేదట. కేవలం దక్షిణ తెలంగాణకు చెందిన ఓ మంత్రి.... ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి అధికారులు... ఈ పని చేశారట. చంద్రబాబు నాయుడు సలహా మేరకు... తెలంగాణమంత్రి ఈ ఆదేశాలు ఇచ్చారట. అయితే మంత్రి ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో... రంగంలోకి దిగిన పోలీసులు అటు జిహెచ్ఎంసి అధికారులు... గదులను నేలమట్టం చేశారు. అయితే... ఈ సంఘటనపై... రేవంత్ రెడ్డి ప్రభుత్వం చాలా సీరియస్ అయింది. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు... రంగంలోకి దిగిన అమ్రాపాలి అధికారులపై వేటు వేసింది. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్, ఐఏఎస్ అధికారి హేమంత్ బోర్కడే అనే అధికారిపై బదిలీ వేటు వేశారు. జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు అక్రమ నిర్మాణాల కూల్చివేత పై సీరియస్ అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం.... ఉన్నతాధికారులకు... సమాచారం లేకుండా ఇలా చేయడం పై మండిపడిందట. ఓ మంత్రి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ అధికారులు కూల్చివేతలు... చేయడమేంటని... హేమంత్ పై ఆగ్రహించిందట. అంతేకాదు ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ హేమంత్ ను... జి ఐ డి కి రిపోర్ట్ చేయాలని కూడా... ఐఏఎస్ ఆమ్రపాలి... స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారట. ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా చూస్తానని... ఆమ్రపాలి తెలిపారు.

# తెలంగాణ పాలిటిక్స్‌లో సంచలనం.. గవర్నర్‌గా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి?



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకోనున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా పనిచేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల ముందు బీజేపీ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. తెలంగాణ బీజేపీకి సంబంధించిన పలు కీలక సమావేశాలకు సైతం ఆయన హాజరవుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఇటీవల బీజేపీ నుంచి రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కాగా, ఆయనకు బీజేపీ హై కమాండ్ కీలక పదవి కట్టబెట్టొచ్చనే ప్రచారం పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా నడుస్తోంది. ఆయనను తెలంగాణ గవర్నర్‌గా నియమించవచ్చని తెలుస్తోంది. తెలంగాణ రాజకీయాలపై పూర్తి అవగాహన ఉన్న ఆయనను గవర్నర్‌గా నియమిస్తే తమకు కలిసి వస్తుందని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఉన్న గవర్నర్ ఇన్‌ఛార్జి మాత్రమే కావడంతో కిరణ్ కుమార్ రెడ్డిని నియమిస్తారానే ప్రచారం ఊపందుకుంది. అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని రాష్ట్రానికి గవర్నర్‌గా నియమిస్తే పొలిటికల్ పార్టీలు ఎలా రియాక్ట్ అవుతాయి.. బీజేపీ హై కమాండ్ ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.

# రైతు భరోసా కోసం ప్రజలు ఎదురుచూపు..!

అమరావతి : పీఎం కిసాన్ 17వ విడత మోడీ సర్కార్ వచ్చే మంగళవారం విడుదల చేయబోతున్నారు. పిఎం కిసాన్ కింద ప్రతి ఏడాది మూడు విడుదల 6000 చొప్పున మోడీ ప్రభుత్వం అందిస్తున్నది. మూడోసారి ప్రధానిగా మోడీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే మొదటి సంతకం చేశారు.. అయితే ఈ సీజన్లో ఏపీ మొత్తం 43.52 లక్షల మంది రైతులకు 870 కోట్ల రూపాయల సైతం విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు సర్కార్ కూడా హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే..ఎన్నికలకు ముందే రైతు భరోసా కింద ప్రతి రైతుకు 20 వేల చొప్పున ఏడాదికి అందిస్తామంటూ సూపర్ సిక్స్ హామీలలో తెలిపారు. దీంతో ప్రజలు కూడా వీటికి బాగా ఆకర్షించారు. కూటమి ప్రభుత్వం కొలువు తీరింది చంద్రబాబు ఇప్పటికే ఐదు సంతకాలు కూడా చేశారు. ఇందులో సంక్షేమ పథకాలకు సంబంధించి ఎటువంటివి చేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మెగా డీఎస్సీ పైన మొదటి సంతకం నిరుద్యోగులకు అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు ఫైలు సంతకం పైన రెండవ సంతకం చేయగా రైతుల్ని ఆనందించినట్లు టిడిపి భావిస్తోంది కానీ ఇంతవరకు బాగానే ఉన్న పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాలో జమ చేస్తూ ఉండడంతో చంద్రబాబు సర్కార్ అందించే సహాయం పైన ఇప్పుడు చర్చ జరుగుతున్నది. చంద్రబాబు అందించే సహాయం కోసమే రైతులు చాలా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా అచ్చెమ్మ నాయుడు లేదా చంద్రబాబు నాయుడు ఈ విషయం పైన ఎలాంటి



ప్రకటన చేస్తారో అంటూ రైతులు చాలా ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు.. రైతు భరోసా కింద జగన్ ఏడాదికి 16 వేల రూపాయలు ఇస్తానని చెప్పినప్పటికీ చంద్రబాబు ?20,000 ఇస్తాను అనడంతో చాలామంది టీడీపీ వైపు మొగ్గు చూపారు రైతులు. ప్రస్తుతం వర్షాలు పడుతూ ఉండడంతో పెట్టుబడి సహాయం కింద ఎంతో కొంత అవసరం పడుతుంది. చంద్రబాబు ఇస్తానన్న 20000 కోసం రైతులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు

# 2,100 అణ్వాయుధాలు ప్రయోగానికి సిద్ధం: సిప్రి నివేదిక

స్టాక్‌హోమ్: ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు తమ రక్షణ కోసం పూర్తిగా అణ్వస్త్రాలనే నమ్ముకున్నాయని ప్రముఖ అంతర్జాతీయ మేధోసంస్థ 'స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' వెల్లడించింది. ఏటా ఈ ధోరణి మరింత పెరుగుతోందని పేర్కొంది. అభివృద్ధి దశలో ఉన్న అణ్వాయుధాల సంఖ్య సైతం ఎగబాకిందని తెలిపింది. ఈమేరకు వార్షిక 'సిప్రి ఇయర్ బుక్ 2024'ను సోమవారం విడుదల చేసింది. అణ్వస్త్ర సామర్థ్యమున్న తొమ్మిది దేశాలు తమ ఆయుధాలను మరింత ఆధునికీకరిస్తున్నాయని సిప్రి వెల్లడించింది. కొన్ని దేశాలు 2023లో కొత్త ఆయుధ వ్యవస్థలను ప్రయోగానికి సిద్ధంగా ఉంచాయని పేర్కొంది. మొత్తంగా 2024 జనవరి నాటికి ప్రపంచవ్యాప్తంగా 12,121 అణ్వస్త్రాలు ఉన్నాయని తెలిపింది. వీటిలో 9,585 ఆయుధాలు సైనిక నిల్వ కేంద్రాల్లో ఉన్నట్లు పేర్కొంది. ఇవన్నీ వినియోగానికి అందుబాటులో ఉన్నట్లే. దాదాపు 3,904 అస్త్రాలు క్షిపణులు, యుద్ధ విమానాల్లో అమర్చి సిద్ధంగా ఉన్నాయని వెల్లడించింది. క్రితం సంవత్సరంతో పోలిస్తే ఈ సంఖ్య 60 వరకు పెరిగింది. వీటిలో దాదాపు 2,100 ఆయుధాలను ఏ క్షణమైనా ప్రయోగించేలా అత్యంత అప్రమత్తతతో ఉంచినట్లు నివేదిక స్పష్టం చేసింది. అవన్నీ రష్యా, అమెరికాకు చెందినవేనని తెలిపింది. తొలిసారి చైనా సైతం అణ్వస్త్రాలను ప్రయోగానికి సిద్ధంగా ఉంచడం గమనించామని పేర్కొంది.

### ఉక్రెయిన్ సమగ్రతను గౌరవించాలి

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అణ్వస్త్రాల్లో 90 శాతం రష్యా, అమెరికాకు చెందినవేనని సిప్రి నివేదిక వెల్లడించింది. 2023లో ఈ సంఖ్యలో పెద్దగా మార్పు లేదని స్పష్టం చేసింది. అయితే, రష్యా మాత్రం ప్రయోగానికి సిద్ధంగా ఉంచిన అణ్వాయుధాల సంఖ్యను పెంచుకున్నట్లు వెల్లడించింది. ప్రపంచంలో చైనా అత్యంత వేగంగా తమ అణ్వస్త్రాల సంఖ్యను పెంచుకుంటోందని సిప్రి కీలక అధికారి హాన్స్ క్రిస్టెన్‌సెన్ తెలిపారు. ఆ




దేశం వద్ద 2023లో 410 ఆయుధాలు ఉండగా.. ఇప్పుడా సంఖ్య 500 వరకు చేరినట్లు పేర్కొన్నారు. ఈ దశాబ్దం చివరకు చైనా తమ ఖండాంతర క్షిపణుల సంఖ్యను అమెరికా లేదా రష్యాకు సమానంగా పెంచుకుంటుందని అంచనా వేశారు. గత ఏడాదిలో భారత్ చాలా స్వల్ప స్థాయిలో అణ్వాయుధాలను పెంచుకున్నట్లు సిప్రి తెలిపింది. భారత్, పాకిస్థాన్ ఇరు దేశాలు కొత్త అణ్వస్త్ర ప్రయోగ వ్యవస్థల అభివృద్ధిని కొనసాగించాయని పేర్కొంది. పాక్ ప్రధానంగా భారత్‌ను నిలువరించేందుకు వీలుగా అణ్వస్త్ర విధానాన్ని కొనసాగిస్తోందని తెలిపింది. భారత్ మాత్రం చైనాలో ఏ మూలకైనా ప్రయోగించగల ఆయుధాలపై దృష్టి సారించిందని పేర్కొంది. హమాస్‌తో యుద్ధం కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ తమ అణ్వస్త్ర సామర్థ్యాన్ని ఆధునికీకరిస్తోందని నివేదిక వెల్లడించింది. డిమోనాలో ఉన్న ప్లుటోనియం ఆధారిత రియాక్టర్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు ఇజ్రాయెల్ ఎప్పుడూ తమ వద్ద అణ్వాయుధాలు ఉన్నట్లు అధికారికంగా ప్రకటించలేదు.

# Pawan Kalyan Allotted Chamber in Secretariat as Deputy CM



Amaravathi : Deputy Chief Minister Pawan Kalyan has been allotted a chamber in the Secretariat. Room 212, located on the first floor of the second block, is being prepared for him. Janasena ministers Nadendla Manohar and Kandula Durgesh have also been assigned chambers on the same floor. Thus, these three will be performing their duties in adjacent rooms. Currently, officials are in the process of furnishing and equipping these chambers. Pawan Kalyan is expected to assume his ministerial responsibilities the day after tomorrow. In Chandrababu Naidu's cabinet, Pawan Kalyan has been assigned the role of Deputy Chief Minister along with portfolios including Panchayati Raj, Rural Development, Rural Water Supply, Forest, Environment, and Science & Technology. Nadendla Manohar has been appointed as the Minister for Food and Civil Supplies. Nidadavolu MLA Kandula Durgesh has been given the Tourism, Cinematography, and Cultural Affairs portfolios.

# Bengal train accident: Railway Minister announces enhanced ex-gratia of Rs 10 lakh for victims' kin



New Delhi : June 17: Union Railway Minister Ashwini Vaishnaw has announced an enhanced ex-gratia of Rs 10 lakh for the kin of those who lost their lives in the Kanchanjungha Express train accident in West Bengal on Monday. "Enhanced ex-gratia compensation will be provided to the victims' families. Rs 10 lakh in case of death, Rs 2.5 lakh towards grievous injuries and Rs 50,000 to those injured," tweeted Ashwini Vaishnaw.The Railways Minister is also set to reach the accident site in Bengal to take stock of the situation.He informed on his X handle that rescue operations were going on at a war-footing. Earlier, the Prime Minister's Office (PMO) announced that Rs 2 lakh ex-gratia would be given to the next of kin of the deceased in the train accident. "PM Narendra Modi has announced that an ex-gratia of Rs 2 lakh from PMNRF would be given to the next of kin of each deceased in the railway mishap in West Bengal. The injured would be given Rs 50,000," the PMO tweeted. According to latest updates, eight people have died and more than 50 passengers were injured in the train tragedy, which occurred after a goods train hit the Kanchanjungha Express train from behind near Rangapani station, near New Jalpaiguri. Kanchanjungha Express, a train that runs on a daily basis, connects Bengal with cities like Silchar and Agartala in the North-East. The Railways have released helpline numbers where people could call and seek information about the situation. The numbers are 033-23508794 and 033-23833326 (Sealdah) and 03612731621, 03612731622 and 03612731623 at Guwahati.With train mishap blocking the primary railway connectivity route between West Bengal and North-East, the Railways have also diverted routes of some long-distance trains including Rajdhani Express and Vande Bharat Express.

# Preparations in full swing for PM Modi's first visit to Kashi Vishwanath after LS polls



New Delhi, June 17: Prime Minister Narendra Modi is set to visit Kashi Vishwanath Temple on June 18, marking his first visit to Kashi after assuming office for the third-consecutive time. The temple administration has finalised all preparations for the PM's visit, ensuring a smooth and grand event. Vishwa Bhushan Mishra, Chief Executive Officer, Kashi Vishwanath Trust, confirmed on Monday that the protocol for the PM's visit had been received. He stated that security arrangements would be meticulously overseen by security officials to guarantee the event's success. Reflecting on PM Modi's previous visit to Kashi for election campaigning, he noted, "When PM Modi last visited Kashi, it was on the auspicious occasion of Ganga Saptami. Meanwhile, this visit coincides with the aftermath of Ganga Dussehra, a three-day festival, so the decorations from the celebration are still in place." Highlighting the preparations for the PM's grand welcome, the CEO said, "Whenever a prominent personality comes, they are welcomed in the temple with 'damrus' and 'shanknaad', accompanied by the chanting of mantras in the sanctum sanctorum, followed by the usual prayers to Lord Vishwanath. We are fully prepared for the Prime Minister's visit, and he will also be welcomed in this traditional manner." Mishra also assured that all necessary measures were being taken to ensure that devotees face no issues while offering their prayers. Highlighting the well-organised approach to the event, he emphasised that everyone would have the opportunity for 'darshan' of the deity.

# Not Leaving YCP: MLA Clears All Rumours!



Amaravathi :Whenever a party comes to power it is common for the leaders from the opposition parties to show interest in joining it. Talking about Andhra Pradesh the alliance recorded a massive win and YCP managed to win just 11 seats. The leaders are giving their reaction to the defeat one after the other.There is an opinion that the YCP MLAs are looking at the TDP. We have seen the same scenes in 2014 and 2019. YCP MLAs joined the TDP after the 2014 win and the same happened with the TDP MLAs after the 2019 win.There is a big buzz that Alur YCP MLA B Virupakshi is looking at taking the TDP route. A few reports said the same. Amid this, the YCP MLA reacted to the issue and rubbished the reports. He said that there is no truth behind the reports of him switching sides. The MLA said that he would stand with Jagan and urged everyone to not believe such reports. He also asked how he could join the TDP having won the elections on a YCP ticket. Jagan trusted me and I would be in the opposition, he said. The opposition leader went on to say how he could join the TDP party when he won on a YCP ticket. I am not leaving the YCP. I joined the YCP party looking at the efforts Jagan is putting in to achieve YSR's dreams. There is no chance of leaving the party, breaking Jagan's trust in me. I would fight in the opposition. Don't trust the reports, he said.

# Home Minister Anitha Slams YSRCP Loyalists in Police, Pledges Law and Order Integrity



Amaravathi : Andhra Pradesh Home Minister and TDP's fiery female leader Vangalapudi Anita visited Simhadri Appanna today. During this occasion, she made some interesting comments while speaking to the media. She criticized some police officers for acting as stooges for the YSRCP government in the past, sarcastically suggesting that YSRCP blood still flows in their veins. Anita made strong remarks, saying, "If you still love Jagan, quit your jobs and work for that party." She clarified that those responsible for any lapses in law and order will not be spared. She also assured that not even an inch of Simhachalam temple land would be encroached upon. Earlier, Home Minister Anita was accorded a ceremonial welcome with full protocol at the Simhachalam temple. She performed special prayers in the temple's sanctum sanctorum.

# RRR Fans Disappointed As Naidu Prefers Ayyanna!



Who will be the next Assembly speaker is the burning question in Andhra Pradesh. The sensation around the issue increased further after the Cabinet took charge. A few names went rounds on the possible candidates for the Speaker post. The names include a former MP too.Earlier it was said that former MP RRR was in the race and he might get an advantage. But the issue took a big turn with reports claiming that Ayyannapatrudu Chintakayala might get the post. The TDP leader reportedly said this with his close aides which says that he might get the post. This came as a big shock to RRR fans who are disappointed with this. They are not happy as Naidu is preferring Ayyannapatrudu. RRR openly sup-

TO BE CONTINUED IN PAGE 7


రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# RRR Fans Disappointed As Naidu Prefers Ayyanna!

AFTER PAGE 6


ported TDP and the alliance for a long time. Even before the alliance was formed RRR supported the TDP. Despite being in YCP RRR supported TDP and stood in solidarity with him. He also played a key role in attacking the YCP. He even had to sacrifice his MP seat. When the BJP leader was given the Narasapuram MP seat he did not say anything and he stuck to the MLA ticket. RRR also played a crucial role in attacking YCP with his series of interviews and interviews. So it is common for his fans and supporters to have high hopes that he will be the Speaker. People on social media said that RRR can make the YCP MLAs say Adhyaksha in the house. But everything had gone for a toss now with the TDP reportedly preferring Ayyannapatrudu. RRR fans who pinned high hopes on this are said to be not happy as CBN prefers the TDP leader.

# Shocking: Tiger Spotted First Time In Marripadu Forest Areas!



NELLORE : The incidents of wild animals coming close to animals are on the rise. Be it TTD or other places the incidents are creating a sensation. Now another sensational incident came to light in which a big Tiger hit a car on a highway leaving people inside the vehicle in fear. Going into details, a car was traveling on a Highway in Nellore. A big Tiger was crossing the road at the Kadirinaidu Palli and hit the car. It is said that the Tiger tried to attack the Car. The big cat is said to have sustained injuries in this and ran into the forest. Five people were traveling in a car. They were on their way to Nellore. After the vehicle entered the Kadirinaidu Palli forest area the big cat came into the picture suddenly and attacked the car. While trying to escape from this the front side of the car was damaged. What happened can be seen as a big shock and this is the first time Tiger was spotted at the forest areas in Marripadu. As this is said to be the first time the Big Cat was spotted the locals are in fear. There is a doubt that the Cat might have come from the nearby areas leaving everyone in fear. The Forest officials reached the spot to gather the evidence. They are trying to trace the whereabouts of the Big cat based on the paw prints. On the other hand, it is said that the officials might do Combing in the forest. For the unversed Combing is a process of capturing a wild animal. Whenever an animal is missing, forest and police department officials start an operation and capture it. Later it was relocated.

# CBN's First Polavaram Visit: Seeks Project Details!



AMARAVATHI : TDP boss Chandrababu Naidu is a busy man. Even since the results were out he is having a busy schedule. The Andhra Pradesh Chief Minister visited the Polavaram project which marks his first visit in power. He inspected the project site. Before this, he did an aerial survey of the project. The CM inspected the site and sought details of the project. It is said that he asked for the details of the construction work at the project. A review was also held on how to go further in the construction work. The concerned authorities explained to Chandrababu Naidu on how the work has been going on and what is the progress so far. After the meeting, the Chief Minister is said to have ordered the officials to submit a report on the ongoing works. The Chief Minister sought the details of the construction work of the spillway, cofferdam, and others and asked for a report. He took a bus trip to have a look at the photo gallery of the construction condition. Before the elections, TDP said that Polavaram would not be ignored and it would be given great importance. It looks like the Chief Minister is sticking to his words and giving importance to the project. The Polavaram project is very crucial for Andhra Pradesh and we can call it the heart and soul. The prestigious project has been under process for a long time. Once finished the project can give a lending hand to the irrigation sector. This is the importance of the project.

# Heavy Rainfall Causes Chaos in Hyderabad



HYDERABAD: On Monday evening, Hyderabad experienced sudden heavy rainfall accompanied by thunderstorms and strong winds. The heavy rain and winds caused tree branches to break in several locations. Areas affected by the heavy rain include Gachibowli, Madhapur, Rayadurgam, Khairatabad, Panjagutta, Lakdikapul, Ameerpet, Rajendranagar, Attapur, SR Nagar, Erragadda, Yusufguda, Langar Houz, Gandipet,and Shivrampally. Additionally, heavy rain was reported in Panjagutta, Jubilee Hills, Banjara Hills, Ameerpet, Begumpet, Secunderabad, Gachibowli, Manikonda, Shaikpet, Kondapur, and Hitech City. The sudden downpour resulted in flooding on roads, causing difficulties for commuters and leading to traffic jams in various areas. The Greater Hyderabad Municipal Corporation (GHMC) stated that Disaster Response Force (DRF) personnel are working to clear the floodwater. Residents are advised to report any issues by calling 040-21111111 or 9000113667.

# STRONG SECURITY ARRANGEMENTS AT MOSQUES AND EIDGAHS



Royal journalism ( Bapatla ) June 17 : In celebration of Bakrid on Monday, as per the orders of District SP Vakul Jindal, district police officers have made strong security arrangements at mosques and Eidgahs to prevent any untoward incident and as part of advance security measures to prevent disruption of peace and security throughout the district. Adequate measures have been taken to avoid traffic problems. SP said that in our multi-religious India, everyone should respect the sentiments and customs of others. He said that strong measures have been taken in advance to prevent any untoward incidents in the district. He said that a strong security has been arranged at all Eidgahs and mosques across the district. Muslim brothers and sisters have taken appropriate measures to celebrate Bakrid and offer prayers in a peaceful atmosphere. He said that they have kept vigilance to prevent thefts and chain snatching, continuous monitoring of social media and preemptive measures have been taken to prevent traffic problems.

# Resigned Earlier Complaint On YCP Leaders: Volunteers Story!



AMARAVATHI : The volunteer system is the brainchild of the YSRCP led by Jagan. The previous government launched the system to take the benefits of the schemes to the beneficiaries' doorstep. On many occasions, YCP leaders said that Volunteers are the army of Jagan. This speaks volumes about the importance YCP gave to the Volunteers. The Volunteer system hit the headlines ahead of the elections. The election commission issued orders directing Volunteers to not hand over any benefits including pensions. There was a political row in this and Volunteers resigned in big numbers and this was dubbed as a way to express their anger. Things changed in the state before and after the elections. Volunteers who earlier resigned from the posts took a big turn and said they were forced to resign. They are rushing to the concerned legislators requesting them to take them back to jobs. The mainstream media is saying that the Volunteers also filed a few complaints. It is said that a few Volunteers moved the Police against Corporators Suresh Reddy and Giri. Talking about their resignations they said that they were forced to do it and filed complaints. The Volunteers alleged that they were forced to go for the resignations and are requesting the authorities for their jobs. As if that is not enough they even filed a few police complaints against the YCP leaders which is unexpected. It is known that Chandrababu Naidu earlier said the Volunteers would not be removed and the salaries would be doubled. He even said that Volunteers would be given a chance to upskill. After the change in power, the Volunteers have been fighting to get their jobs back. In what could be a big step they filed a Police complaint. Volunteers have come a long way from resigning before elections to filing a complaint.

# Vangaveeti To Get A Big Post From Chandrababu?



AMARAVATHI : Vangaveeti Mohana Ranga's son Radha has been struggling to enter the Assembly for the past two decades. His first and last election win came in 2004 when he was with the Congress. He contested the 2009 elections on the Praja Rajyam ticket and lost. He could not win the elections in 2014 on a YCP ticket either. He joined the TDP in 2019 and could not get the ticket. The same was the situation in 2024. Earlier it was reported that he might join the YCP. However, he continued in the TDP. He actively campaigned in the Kosta districts for the elections. He did everything he could to shift the Kapus towards the TDP alliance. Everyone saw what happened in the elections. It is said that even before the elections TDP boss Chandrababu Naidu gave a promise to Vangaveeti Radha. There is a political talk that says that Radha might be made an MLC and he gets a Minister post at the right moment. Chandrababu gave Ministries to two BC leaders from the Krishna district. If a berth should be given under the Kapu quota then Radha might get the spot. There is a vacancy in the Cabinet. There are four vacancies in the Council. As the first priority, Radha might get a seat. His fans and supporters are confident that Radha might get the glory again. The observers say that Radha worked hard for the TDP and played a key role in making the Kamma Kappu combination a big hit. Radha did not get any posts ever since he joined the TDP. TDP being in opposition in the last five years can be seen as a big reason behind this. As the TDP is in power Chandrababu Naidu is said to be taking active steps to benefit Vangaveeti Radha. Radha who only won once and could not get the Minister post might see a big jump in his career in the coming days. Observers say that Radha would have a golden future ahead. If Radha gets a good position then there would be huge change in political and social situations in the combined Krishna districts.





# ఫ్యాన్ మర్డర్ – సరికొత్త మలుపులు



ఒక మంచి క్రైమ్ వెబ్ సిరీస్ కు సరిపడా కంటెంట్ కన్నడ స్టార్ హీరో దర్శన్ కేసులో దొరుకుతోంది. స్వయానా తన అభిమాని హత్య కేసులో చిక్కుకున్న ఈ కాటేరా కథానాయకుడు అంత సులభంగా బయటికి వచ్చేలా కనిపించడం లేదు. తాజాగా పోలీసులకు ఇచ్చిన స్టేట్ మెంట్ లో రేణుకస్వామిని తొలుత కిడ్నాప్ చేసిన సంగతి తనకు తెలియదని, సరే ఎలాగూ వచ్చాడు కదాని పవిత్రని తీసుకెళ్లి మరోసారి చేయొద్దని వార్నింగ్ ఇవ్వడం తప్ప ఏం చేయలేదని నమ్మబలికినట్టు తెలిసింది. అంతేకాదు వెళ్ళేటప్పుడు భోజనం చేసి వెళ్ళమని డబ్బులు కూడా ఇచ్చినట్టు పేర్కొన్నాడు. ఇదంత గుడ్డిగా నమ్మేలా లేదు. క్రమంగా మరిన్ని భీతిగొలిపే నిజాలు బయటికి వస్తున్నాయి. శాండల్ వుడ్ మీడియా ప్రకారం గత వారం రేణుకస్వామిని చిత్రదుర్గ నుంచి బెంగళూరుకి ఎత్తుకొచ్చారు. రాత్రి 7 గంటలకు దర్శన్ అభిమాని కి చెందిన షెడ్డుకి తీసుకొస్తే మరుసటి రోజు తెల్లవార్జుఝామున 3 గంటల వరకు చిత్రహింసలు పెట్టారట. పవిత్ర గౌడ చెప్పుతో అతన్ని కొడితే పలు ఆయుధాలతో దర్శన్, ఫ్యాన్స్ దారుణంగా గాయపరిచినట్టు ఆధారాలు దొరికాయట. గోడకేసి బాదాక చనిపోయాడని తెలిసి ఇదంతా మేనేజ్ చేయడానికి పవన్ అనే వ్యక్తికి 30 లక్షలు ఇచ్చినట్టు కథనాలు వస్తున్నాయి. ఇదే సొమ్ముని వినయ్ అనే వ్యక్తి గ్యాంగుకి నేరం మోయడానికి లంచంగా ఇచ్చారట. ఇదంతా జరిగే క్రమంలో ఒక పోలీస్ ఇన్స్ పెక్టర్ సహాయం చేసినట్టు వినిపిస్తోంది. దర్శన్ ఇంత ఘోరానికి పాల్పడినా కొందరు అభిమానులు సమర్థిస్తూ నిరసనలు చేయడం పట్ల ఇప్పటికే కర్ణాటకలో ఆందోళన వ్యక్తమవుతోంది. పవిత్ర గౌడ, దర్శన్ తో సహా మొత్తం 15 మంది ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. హీరో మాత్రం నేనేం చేయలేదని లాయర్ సలహా మేరకు సినిమా ఫక్కీలో నటిస్తున్నప్పటికీ వ్యవహారం మాత్రం అతన్ని పీకల్లోతులోకి దింపేసింది. ఇదంతా ఒక ఎత్తు అయితే దర్శన్ హీరోగా సెట్స్ మీదున్న సినిమాల్లో దాదాపు వంద కోట్లు బ్లాక్ అయినట్టు సమాచారం. పాపం నిర్మాతలు.

# సుధీర్ బాబు కష్టానికి బ్రేకులు



చాలా గ్యాప్ తరువాత సుధీర్ బాబు సినిమా డిజాస్టర్ కాదు పర్వాలేదనిపించుకున్న సినిమా హరోంహర. మరీ యునానిమస్ గా పాజిటివ్ టాక్ రాకపోయినా ఉన్నంతలో ఒక మాస్ వర్గంతో ఓకే అనిపించుకునే కంటెంట్ అయితే ఉంది. అయితే ఊహించని విధంగా తమిళ డబ్బింగ్ మహారాజ దీని వసూళ్లను ప్రభావితం చేయడం మాత్రం షాక్ కలిగించే విషయం. రిలీజ్ ముందు వరకు విజయ్ సేతుపతి మూవీ మీద అంతగా బజ్ లేదు. పదమూడో తేదీ రాత్రే ప్రీమియర్లు వేశాక సీన్ మారిపోయింది. ఉదయం ఆటలకు జనం అంతంత మాత్రంగా ఉన్నా సాయంత్రానికి సీన్ మొత్తం మారిపోయింది. హరోంహర నెమ్మదించేయగా మహారాజా బాగా పికప్ అవుతున్నాడు. గత రెండు రోజుల్లో బుక్ మై షోలో తెలుగు తమిళ వెర్షన్లు కలిపి రెండు లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోవడం దానికి నిదర్శనం. ఏపీ తెలంగాణ మెయిన్ సెంటర్స్ లో షేర్ బాగా వస్తోంది. బిసి కేంద్రాల్లో కొంత స్లోగా ఉన్నప్పటికీ కౌంటర్ సేల్స్ బాగున్నాయని బయ్యర్ల రిపోర్ట్. ఎలాగూ సోమవారం బక్రీద్ సెలవు దినం కావడంతో వీకెండ్ మొత్తం నాలుగు రోజుల్లో లాభాల్లోకి అడుగు పెట్టడం ఖాయమని ట్రేడ్ టాక్. నైజం పంపిణి చేసిన మైత్రి మరోసారి జాక్ పాట్ కొట్టినట్టే కనిపిస్తోంది. సులభంగా బ్రేక్ ఈవెన్ అయ్యే దిశగా వెళ్తోంది.ఒకవేళ మహారాజ లేకుండా కేవలం హరోంహర మాత్రమే వచ్చి ఉంటే సుధీర్ బాబు కొంత డామినేట్ చేసే అవకాశం దక్కేది. అలా అని వసూళ్లు మరీ బ్యాడ్ గా లేవు కానీ ఆశించిన స్థాయిలో వేగం లేదన్నది వాస్తవం. దర్శకుడు జ్ఞానసాగర్ మాస్ ఎలివేషన్లతో నింపేసిన వైనం అన్ని వర్గాలను పూర్తిగా మెప్పించలేకపోతోంది. ఇంకొంచెం బెటర్ గా ఉండి ఉంటే ఖచ్చితంగా మహారాజ మీద ఆధిపత్యం చెలాయించేది. వీకెండ్ అయ్యాక హరోంహర ఫైనల్ స్టేటస్ ఏ విధంగా ఉండబోతోందనే దాని మీద స్పష్టత వస్తుంది. ఎలాగూ జూన్ 27 కల్కి దాకా పెద్దగా సినిమాల్లేవ్ కాబట్టి ఈ ఛాన్స్ వాడుకోవాలి.

# అల్లు అట్లీ కలయిక లేనట్టేనా



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ దర్శకుడు అట్లీ కాంబోలో ముందు అనుకున్న ప్యాన్ ఇండియా మూవీ ఇక ఉండకపోవచ్చనే టాక్ ఫిలిం నగర్ వర్గాల్లో జోరుగా తిరుగుతోంది.ఓ మూడు నెలల క్రితమే దీనికి సంబంధించిన కథను వండుతున్న అట్లీ ఫైనల్ వెర్షన్ తో బన్నీని మెప్పించలేకపోయాడనే ప్రచారం అంతర్గత వర్గాల్లో ఉంది. ఇది కాకుండా డైరెక్టర్ గా తన రెమ్యునరేషన్ ని వంద కోట్ల వరకు డిమాండ్ చేయడంతో రిస్క్ అవుతుందని భావించడం వల్లే ప్రాజెక్టు ముందుకు వెళ్లకపోవచ్చని టాక్ ఉంది. నిజానికీ సినిమాకు సంబంధించిన ప్రకటనా అసలు ఏనాడూ రాలేదు. అంత లోలోపలే జరుగుతోంది. పుష్ప 2 ది రూల్ ఇంకా ఆలస్యం అవుతుండటంతో తర్వాత చేయబోయే సినిమాల గురించి బన్నీ ముందు పలు ఆప్షన్లు ఉన్నాయి. మొదటిది ఆల్రెడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిన త్రివిక్రమ్ శ్రీనివాస్ చిత్రాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించేలా అడుగులు వేయడం. కానీ స్క్రిప్ట్ సిద్ధమైతే తప్ప సెట్స్ పైకి వెళ్ళదు. గుంటూరు కారం అనుభవం తర్వాత గురూజీ జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. రెండో ఛాయస్ సందీప్ రెడ్డి వంగా. అయితే అతను ప్రభాస్ స్పిరిట్ అయిపోగొట్టాకే అందుబాటులోకి వస్తాడు. ఎంతలేదన్నా దీనికో రెండు సంవత్సరాలు కావాలి. ఏదైనా అనూహ్యంగా జరిగితే తప్ప ఈ ప్లానింగ్ లో మార్పు ఉండదు. అలాంటప్పుడు అట్లీకి బన్నీ నో చెబితే బాక్సాఫీస్ పరంగా గ్యాప్ వచ్చేస్తుంది. అయితే పుష్ప 3 ది రోర్ తీసే ప్రతిపాదన సుకుమార్ వద్ద ఉంది. ఇది ఓకే అనుకుంటే అల్లు అర్జున్ ఇంకొంత కాలం దీని కోసం పని చేయాల్సి ఉంటుంది. రామ్ చరణ్ తో మరో సినిమా ఒప్పుకున్న సుకుమార్ దాని గురించి టెన్షన్ గా లేడు. ఎందుకంటే చరణ్ గేమ్ ఛేంజర్ పూర్తి చేశాక బుచ్చిబాబు దర్శకత్వంలో ఆర్సి 16 మొదలుపెట్టాలి. 2026లో రిలీజ్ ఉంటుంది. సో సుకుమార్ ఆలోగా బన్నీ ఓకే అనుకుంటే పుష్ప 3 తీయొచ్చు. కానీ వాళ్ళుగా చెప్పేదాకా ఏదీ ఖరారుగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. చూడాలి ఏం జరగనుందో.

# నవ్విస్తూ భయపెట్టే మంచి దెయ్యం



నవ్విస్తూ భయపెట్టే మంచి దెయ్యంవెన్నెల కిషోర్, నందితా శ్వేత ప్రధాన పాత్రల్లో నటించిన హర్రర్, కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓఎమ్‌జీ' (ఓ మంచి ఘోస్ట్). మార్క్‌సెట్ నెట్‌వర్క్ బ్యానర్ పై డా.అబినికా ఇనాబతుని నిర్మించిన ఈ చిత్రానికి శంకర్ మార్తాండ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఈనెల 21న రాబోతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'ఈ బంగ్లాలో ఒక అమ్మాయిని చంపేశారు.. ఆ అమ్మాయే దెయ్యంగా మారి అందరినీ చంపేస్తోందని కథలుకథలుగా చెప్పుకుంటున్నారు' అనే డైలాగ్‌తో ట్రైలర్ ఆరంభమైంది. 'అందరి సమస్యలు వేరే అయినా వాటికి పరిష్కారం మాత్రం డబ్బు'.. అని ఓ గ్యాంగ్ పిశాచీపురంలోకి ఎంటర్ అవ్వడంతో ట్రైలర్‌లో ఫన్ ఎలిమెంట్స్ స్టార్ట్ అయ్యాయి. 'ఇప్పటి వరకు ఆటాడితే ఎలా ఉంటుందో చూశారు.. ఇప్పుడు వేటాడితే ఎలా ఉంటుందో చూపిద్దాం..' అంటూ అసలైన హర్రర్ బొమ్మని చూపించారు. ఈ ట్రైలర్ చూస్తుంటే ఎంతలా నవ్విస్తారో.. అంతలా భయపెట్టించేలా ఉన్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం ఈ చిత్రానికి మేజర్ అస్సెట్ కానుంది. సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

# స్కాట్లాండ్ పై ఆస్ట్రేలియా విజయం!




ఐదు వికెట్ల తేడాతో స్కాట్లాండ్ పై ఆస్ట్రేలియా విజయం సాధించింది. దీంతో ఇంగ్లాండ్ సూపర్–8 కు దూసుకెళ్లింది. టీ20 వరల్డ్ కప్ 2024 లో భాగంగా గ్రూప్– బి లోని స్కాంట్లాండ్, ఆస్ట్రేలియాలు దేశాలు తలపడ్డాయి.సెయింట్ లూసియా వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన స్కాంట్లాండ్ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. స్కాట్లాండ్ బ్యాటర్లలో బ్రెండన్ మెక్ కల్లమ్ 34 బంతుల్లో 60 పరుగులు, బెర్రింగ్ టన్ 31 బంతుల్లో 42 పరుగులతో ఉత్తమ ప్రదర్శన కనబర్చారు. 181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఐదు వికెట్ల నష్టంతో మరో రెండు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేదించింది. వీరిలో ట్రావిస్ హెడ్ 49 బంతుల్లో 68 పరుగులు చేయగా, స్టోయినీస్ కేవలం 29 బంతుల్లో 59 పరుగులతో చెలరేగిపోయారు. ఇక స్కాంట్లాండ్ ఓటమి ఇంగ్లాండ్ కు కలిసివచ్చినట్టు అయ్యింది. గ్రూప్ బి లో వరుసగా నాలుగు మ్యాచ్ లు గెలిచిన ఆస్ట్రేలియా ఇప్పటికే సూపర్–8 కు చేరుకోగా.. ఇంగ్లాండ్, స్కాట్లాండ్ చెరో ఐదు పాయింట్లతో క్వాలిఫై కోసం పోటీ పడుతున్నాయి. ఈ మ్యాచ్ లో స్కాట్లాండ్ ఓడిపోవడంతో రన్ రేట్ ఎక్కువగా ఉన్నందుకు ఇంగ్లాండ్ సూపర్–8 కు చేరుకుంది.

# గట్టి పోటీ ఇచ్చిన సెర్బియా ఓటమి



ఇంగ్లాండ్ సెర్బియా నుంచి గట్టిపోటీని తట్టుకుని 1–0 తేడాతో గెలిచింది. యూరో కప్ ఫుట్‌బాల్‌లో తొలిసారి బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ఒక్క గోల్‌తో సెర్బియాను ఓడించింది. మొదటి అర్ధభాగంలో ఇంగ్లాండ్ ఆటగాడు జూడ్ బెల్లింగ్‌హామ్ విజయవంతమైన గోల్ చేశాడు. భారీ విజయంపై ఆశతో వచ్చిన ఇంగ్లాండ్ ను సెర్బియా డిఫెన్స్‌తో మట్టికరిపించింది. సూపర్ స్టార్లతో నిండిన ఇంగ్లాండ్ జట్టును సెర్బియా అడ్డుకున్న తీరు ఆకట్టుకుంది. 13వ నిమిషంలో బుకాయో సాకా అందించిన క్రాస్ నుండి బెల్లింగ్‌హామ్ హెడర్‌తో గోల్ గా మలిచి 1–0 ఆధిక్యం సంపాధించింది. గోల్ కొట్టిన తర్వాత సెర్బియన్లు ఇంగ్లాండ్ దాడిని అడ్డుకున్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ కేన్ తొలి అర్ధభాగంలో కేవలం రెండుసార్లు మాత్రమే బంతిని తాకగలిగాడు. సెర్బియా కూడా కౌంటర్ అటాక్స్ ద్వారా గోల్ చేసేందుకు ప్రయత్నించింది. కానీ ఫలితం లేదు. రెండో అర్ధభాగంలో ఇరు జట్లు దూకుడుగా ఆడాయి. కేన్ యొక్క హెడర్ బార్ నుండి బౌన్స్ అయింది. సెర్బియా ఆటగాడు దుసాన్ వ్లహొవిచ్ కొట్టిన షాట్‌ను ఇంగ్లండ్ గోల్ కీపర్ జోర్డాన్ పిక్‌ఫోర్డ్ అడ్డుకోవడంతో పరాజయం తప్పలేదు. ఇంగ్లండ్ తదుపరి మ్యాచ్ 20న డెన్మార్క్‌తో జరగనుంది. సెర్బియా స్లోవేనియాతో తలపడనుంది. గ్రూప్–సిలో ఇంగ్లండ్ మూడు పాయింట్లతో ముందంజలో ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com